కరీంనగర్ వార్త

బుధవారం 12, అక్టోబర్ 2022 16 పేజీలు



## ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోనే మైనారిటీల అభివృద్ధి

రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ

ముస్లిం, మైనారిటీలతో సమావేశం



2వ పేజీలో...

## మనుగడ కోల్పోతున్న
# మన బడి



- పాఠశాలల్లో ముందుకు సాగని అభివృద్ధి పనులు
- శిథిలావస్థల్లో పాఠశాలలు
- పనులు చేసేందుకు ముందుకు రాని కాంట్రాక్టర్లు
- కొన్ని పాఠశాలల్లో ప్రారంభం కాని పనులు
- అధికారుల పర్యవేక్షణ కరువు
- మౌలిక వసతులు లేక విద్యార్థుల అవస్థలు




2వ పేజీలో...

**కోనరావుపేట,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తూ, ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దేకు ప్రతిష్టాత్మకంగా 'మన ఊరు మన బడి' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగానికి పెద్ద పీట వేయడంతో పాటు ఆ దిశగా అడుగులు సైతం వేసింది. అందులో బాగంగా పాఠశాలల అభివృద్ధి కోసం నిధులను కేటాయించి, మంజూరు చేసింది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైనా విద్యను అందించడంతో పాటు మెరుగైనా సౌకర్యాలు కల్పించేందుకు నిధులు విడుదల చేసింది.

## దేశంలోనే నెంబర్ వన్‌గా నిలుస్తున్న
# తెలంగాణ పోలీసు వ్యవస్థ

- శాంతి భద్రతలను అత్యుత్తమంగా కాపాడుతున్న పోలీసులు
- మహిళా భద్రతకు ఏర్పాటు చేసిన షీటీమ్స్ దేశానికే ఆదర్శప్రాయం
- రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమ్మద్ మహమూద్ అలీ
- రూ.8.40 కోట్లతో నిర్మించిన పోలీసు నూతన భవనాలను ప్రారంభించిన మంత్రి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** శాంతి భద్రతల పరిరక్షణకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ దేశంలోనే నెంబర్ వన్‌గా తెలంగాణ పోలీసు వ్యవస్థ నిలుస్తుందని రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమ్మద్ మహమూద్ అలీ అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమ్మద్ మహమూద్ అలీ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, డిజిపి మహేందర్ రెడ్డిలు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డితో కలిసి 3.40 కోట్ల రూపాయలతో గోదావరిఖనిలో నిర్మించిన పోలీసు సంక్షేమ అతిథి గృహాన్ని, 3.50కోట్లతో నిర్మించిన గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించారు. 2లో...

## గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్షను
# పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** జిల్లాలో గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షను ప్రశాంత వాతావరణంలో పకడ్బందిగా జరిగేల చూడాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. మంగళవారం సమీకృత కార్యాలయంలో ఈ నెల 16న టిఎస్‌పిఎస్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్ 1 పరీక్ష ఏర్పాట్ల పై చీప్ సూపరిండెంట్, లైజింగ్, అసిస్టెంట్ లైజినింగ్ అధికారులతో పరీక్షలు కేంద్రల యాజమాన్యంతో కలెక్టర్ అనురాగ్ జయంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 16న ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు కొనసాగే ప్రిలిమ్స్ పరీక్షకు జిల్లాలో 4266 మంది అభ్యర్థులు హాజరు అవుతారని తెలిపారు.



2 లో..

## మధురాతి మధురం
# సీతాఫలం



2వ పేజీలో...

- సీతాఫలాల్లో ఔషధ గుణాలు
- ఊపందుకున్న వ్యాపారం
- జోరుగా కొనుగోళ్లు
- సీతాఫలాలతో ఉపాధి పొందుతున్న కూలీలు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త**

సీతాఫలం... ఎంతో మధురం. సీజనల్‌గా దొరికే ఈ పండ్లను తెలంగాణ యాపిల్‌గా పిలుచుకుంటాం. ఏటా వర్షాకాలం ముగింపు నుంచి శీలాకలంలో డిసెంబర్ వరకు మార్కెట్‌లో అందుబాటులో ఉంటాయి. సీతాఫలంలో పుష్కలమైన పోషకాలు ఉంటాయని వైద్యులు చెబుతుంటారు. గుట్టల ప్రాంతాల్లోని చెట్ల నుంచి రైతులు కూలీలు సేకరించి పట్టణాలలో విక్రయిస్తారు.

# దేశంలోనే నెంబర్ వన్‌గా నిలుస్తున్న తెలంగాణ పోలీసు వ్యవస్థ

మొదటి పేజి తరువాయి..

ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయ్యే సమయంలో శాంతి భద్రతలు తప్పడం, నక్సలిజం పెరుగుతుందనే వంటి అనేక అపోహలను సిఎం కెసిఆర్ నాయకత్వంలో మన పోలీసు శాఖ పటా పంచలు చేసిందని , దేశంలోనే అత్యుత్తమంగా శాంతి భద్రతలను కాపాడుతూ మన పోలీసులు ఆదర్శంగా నిలిచారని హోంమంత్రి తెలిపారు. ప్రశాంత వాతావరణంలో అధిక పెట్టుబడులు వస్తాయని, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బలంగా విశ్వసించిన ముఖ్యమంత్రి కెసిఆర్ రూ.700 కోట్లు ఖర్చు చేసి పోలీసులకు ఆధునిక పెట్రోలింగ్ వాహనాలు అందించారని, డయల్ 100 వ్యవస్థను పటిష్టం చేశారని హోంమంత్రి పేర్కొన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని ప్రవేశ పెట్టి ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించామని, నూతన పోలీసు నియామకాలలో మహిళలకు రిజర్వేషన్ కల్పించి, ప్రతీ పోలీస్ స్టేషన్‌లో మహిళా సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని హో ంమంత్రి తెలిపారు. మహిళా భద్రత కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక షీ టీంలు అద్భుతమైన విజయాలు సాధిస్తున్నాయని, దేశానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు. అనేక రాష్ట్రాల అధికారులు అధ్యయనం చేసి అక్కడ అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ గోదావరిఖనిలో ప్రారంభించిన భవనాల ద్వారా ప్రజలకు మరింత విస్తృతంగా సేవలందించాలని మంత్రి సూచించారు. శాంతి భద్రతల అంశంపై సిఎం కెసిఆర్ ప్రాధాన్యత కల్పిస్తూ అవసరమైన మౌళిక వసతులు కల్పిస్తున్నారని, పోలీసు ఉన్నతాధికారులు ప్రవేశ పెట్టిన ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం ద్వారా మంచి ఫలితాలు లభించాయని మంత్రి తెలిపారు. పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత కాని మాట్లాడుతూ రానున్న రోజుల్లో రామగుండం పోలీస్



కమీషనరేట్ భవనాన్ని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు వీలుగా అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తూ గోదావరిఖని పట్టణంలో పోలీస్ స్టేషన్ భవనం నిర్మించుకున్నామని, వీటి ద్వారా మెరుగైన ఫలితాలు సాధించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. డిజిపి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు పకడ్బందీగా చర్యలను చేపడుతున్నామని, గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని, అధికారులు, పోలీసు సిబ్బంది, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలతో గౌరవ మర్యాదలతో వ్యవహరించాలని, న్యాయబద్ధంగా విధులు నిర్వహిస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్ మాట్లాడుతూ గోదావరిఖని పట్టణంలో రూ.3.4 కోట్ల వ్యయంతో పోలీసు అతిథి గృహం నిర్మించడానికి సహకరించిన ఎన్టీపీసీ సంస్థకు, రూ.3.5 కోట్లతో గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ నిర్మించడానికి సహకరించిన సింగరేణి సంస్థ వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆన్‌లైన్ టెండర్ ద్వారా పారదర్శకంగా భవన నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు. అనంతరం అంతర్గాం మండల కేంద్రంలో హోం మంత్రి రూ.1.5 కోట్లతో నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ పుట్ట మధు, కరీంనగర్ పోలీస్ కమీషనర్ సత్యనారాయణ, అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ, స్థానిక సంస్థ అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి రూపేష్, మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, సింగరేణి డైరెక్టర్ చంద్రశేఖర్, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, తదితరులున్నారు.




# మనుగడ కోల్పోతున్న మన బడి

మొదటి పేజి తరువాయి..

కానీ అధికారుల అలసత్వం, పాలకుల పట్టింపు లేని తనంతో మన ఊరు మన బడి లక్ష్యం నీరుగారిపోతుంది. అందులో భాగంగానే కోనరావుపేట మండలంలో 28 గ్రామాలు ఉండగా, అందులో 16 పాఠశాలలు ఎంపిక చేశారు. వట్టిమల్ల గొల్లపల్లి ప్రాథమిక పాఠశాల, వట్టిమల్ల ప్రాథమిక పాఠశాల, నిమ్మపల్లి ప్రాథమిక పాఠశాలతో పాటు ఉన్నత పాఠశాల, బావుసాయిపేట ప్రాథమిక పాఠశాలతో పాటు ఉన్నత పాఠశాల, మామిడిపల్లి ప్రాథమిక పాఠశాల, సుద్దాల ప్రాథమిక పాఠశాలతో పాటు ఉన్నత పాఠశాల, ధర్మారం ప్రాథమిక పాఠశాలతో పాటు ఉన్నత పాఠశాల,కొలనూర్ ప్రాథమిక పాఠశాలతో పాటు ఉన్నత పాఠశాల, వెంకట్రావుపేట ప్రాథమికోన్నత పాఠశాల, నిజామాబాద్ ప్రాథమిక పాఠశాల, కనగర్తి ప్రాథమిక పాఠశాలలను ఎంపిక అయ్యాయి. కాగా సుద్దాల, ధర్మారం ఉన్నత పాఠశాలలకు రూ.30 లక్షల నిధులు మంజూరు చేశారు. రూ.30 లక్షలు పైబడిన నిధులకు టెండర్ల ద్వారా పాఠశాలలో అభివృద్ధి పనులు చేపట్టాలని నిబంధనలు ఉన్నాయి. అదేవిధంగా ఇందులో కొన్ని పనులకు మాత్రం ఈజీఎస్ నిధులు ఉండడంతో పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. దీంతో ఎక్కడ వేసిన గొంగళి అన్న చందంగా పనులు నిలిచిపోయాయి. ఈ యేడాది విద్యా సంవత్సరం ప్రారంభంకు ముందే పాఠశాలలో మౌలిక సదుపాయాల పనులు పూర్తి చేయాలనీ నిర్ణయం తీసుకున్నప్పటికి అధికారుల





అలసత్వంతో పనులు ముందుకు సాగడం లేదు. పాఠశాలలో తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు,కిచెన్ షెడ్‌లు, విద్యుత్ సౌకర్యాలతో పాటు అవసరమైనా పనులు చేసేందుకు నిధులు మంజూరు చేశారు. అయినప్పటికి ఇప్పటి వరకు పాఠశాలలో ఎలాంటి అభివృద్ధి పనులు మాత్రం జరగడం లేదు. కొన్ని పాఠశాలలో మాత్రం విద్యుత్ సౌకర్యాల పనులు మాత్రం చేశారు.వెంకట్రావుపేటలో కిచెన్ షెడ్ పూర్తి చేశారు. ప్రహరీ గోడలు, అదనపు తరగతి గదులు నిర్మాణాలు మాత్రం చేపట్టలేదు. కనగర్తి ప్రాథమిక పాఠశాలలో వర్షం పడితే చాలు పాఠశాలలో వర్షపు నీరు వచ్చి చేరుతుంది. పాఠశాలలకు వచ్చే విద్యార్థులు నీళ్లలోంచి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ధర్మారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల రేకుల షెడ్‌లో కింద కూర్చొని విద్యభ్యాసం చేస్తున్నారు.ధర్మారం పాఠశాలలో కిచెన్ షెడ్‌లు లేక తరగతి గదుల వరండాలో వంటలు చేస్తున్నారు. వంట చేస్తే వచ్చే పొగతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్న నిధులతో త్వరగతిన పాఠశాలలో అభివృద్ధి పనులు చేపట్టాలని విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కోరుతున్నారు.

**పనులు చేసేందుకు ముందుకు రావడం లేదు - దూస రఘుపతి, ఎంఈవో కోనరావుపేట**

మండలంలోని రెండు పాఠశాలలో రూ.30లక్షలు నిధులు మంజూరు అయ్యాయి. వాటికి టెండర్ల ప్రక్రియ ద్వారానే పనులు చేయాల్సి ఉంటుంది. కానీ పనులు చేసేందుకు ఎవరు ముందుకు రావడం లేదు. కొన్ని పాఠశాలల్లో కరెంట్ పనులు పూర్తి అయ్యాయి. వెంకట్రావుపేటలో కిచెన్ షెడ్ పూర్తి అయింది. పనులు చేయించేందుకు చర్యలు తీసుకుంటాం. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూస్తాం.

# మధురాతి మధురం సీతాఫలం

మొదటి పేజి తరువాయి..

పరకాల, పట్టణంలో కూలీలు ఎక్కువగా విక్రయించి ఉపాధి పొందుతున్నారు.

**ఆరోగ్యానికి ఎంతో ఉపయోగం....**

సీతాఫలం ఇతర పండ్ల కంటే ఎక్కువ విటమిన్‌లు ఉంటాయని, ఏడాదికి అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు దొరికే ఈ సీతాఫలం పండ్లను ప్రజలు ఎంతో ఇష్టంగా కొనుక్కుంటారు. చిన్నపిల్లలు సైతం వీటిని తినేందుకు ఆరాటపడుతారు. వీటిలో చాలా పోషకాలు ఉంటాయని వైద్యులు చెబుతుంటారు.

**ఉపాధినిస్తున్న సీతాఫలాలు....**

సీతాఫలాలు రైతులు కూలీలు చెట్ల నుండి తీసుకొచ్చి విక్రయించి ఉపాధి పొందుతున్నారు. రూ.10 నుంచి రూ.100 వరకు వివిధ రకాల సీతాఫలాలు విక్రయిస్తున్నారు. బస్టాండ్, మార్కెట్‌లతో ప్రజలు ఎంతో ఇష్టంగా వీటిని కొనుగోలు చేస్తారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోనే మైనారిటీల అభివృద్ధి



మొదటి పేజి తరువాయి..

**గోదావరిఖని, ప్రభాతవార్త:** దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సిఎం కెసిఆర్ పాలనలో ముస్లిం, మైనారిటీల అభ్యున్నతి జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. మంగళవారం ఎన్టీపీసీలోని లక్ష్మినరసింహా గార్డెన్స్‌లో రామగుండం నియోజక వర్గం ముస్లిం మైనారిటీల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణలో ముస్లిం మైనారిటీల అభివృద్ధికి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కసిఆర్ అనేక సంక్షేమ పథకాలతో ముస్లిం మైనారిటీల కుటుంబాలలో అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. పేదింటి ముస్లిం మహిళల పెళ్లిళ్లకు రూ.లక్షా 116 రూపాయల సాయం పేదరికంలో ఉన్న కుటుంబాల్లోని ముస్లిం మహిళల పెళ్లిళ్లు చేయాలంటే వారి తల్లిదండ్రులకు తగిన ఆర్థిక స్థోమత లేక ఇబ్బంది పడేవారని, అలాంటి వారికి ప్రభుత్వం తరుపున రూ.లక్షా 116 రూపాయల సహాయాన్ని షాదిముబారక్ పథకం ద్వారా అందజేస్తున్నారని తెలిపారు. మైనారిటీ విద్యార్థుల కోసం ప్రత్యేక గురుకులాలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మైనారిటీల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా 206 గురుకులాలు ఏర్పాటు చేసిందని, ఇంత పెద్ద ఎత్తున మైనారిటీల కోసం దేశంలో మరెక్కడా గురుకులాలు నిర్వహించం లేదని, ఇమామ్, మౌజమ్‌లకు నెలకు 5వేల రూపాయల బృతి అందించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం తొలుత వీరికి నెలకు రూ.వెయ్యి చొప్పున భృతి అందించిందని, ముస్లింలకు 12శాతం రిజర్వేషన్ కోసం అసెంబ్లీలో తీర్మాణం తెలంగాణ రాష్ట్రంలో మైనారిటీ జీవన పరిస్థితులు మెరుగు పరచ్చడానికి అన్ని రకాల చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పోలీసు హౌసింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్, పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, రాష్ట్ర మైనారిటీ సెల్ మాజీ చైర్మన్ అక్బర్, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ అభిషేక్, కార్పొరేటర్లు, స్థానిక మున్సిపల్ మైనారిటీ నాయకులు ఎండి.రఫీ తస్లిం భాను, జాహెద్ పాషా, సత్తార్ ఖాన్, ముఖీద్, సిరాజుద్దీన్, రెహమాన్, ఎండి.గౌస్‌తోపాటు పలువురున్నారు.

### గ్రూప్I ప్రిలిమినరీ పరీక్షను

# పకడ్బందీగా నిర్వహించాలి

మొదటి పేజి తరువాయి..

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా జిల్లాలో 17 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని,అభ్యర్థుల టిఎస్‌పిఎస్ వెబ్‌సైట్ ద్వారా హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.ప్రిలిమ్స్ పరీక్షకు సంబందించి సమస్యలు ఉంటే జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా నెలకోల్పిన కంట్రోల్ రూం 9398684240 నెంబర్‌కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. పరిక్షా కేంద్రాలను లైజనింగ్ అధికారులు పరిశీలించాలని రైటింగ్ ప్యాడ్‌లకు అనుమతి లేనందున కేంద్రాలలో టేబుల్ డెస్క్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు.కేంద్రాలలో సిసి కెమరాలను ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రశ్న పత్రాలను పంపిణి మొత్తం సిసి కెమరాల ద్వారా రికార్డు చేయాలని అన్నారు.పరిక్ష కేంద్రాల వద్ద అసిస్టెంట్ లైజనింగ్ అధికారులు అందుబాటులో ఉండాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద సౌకార్యలు ఏర్పాటు చేయాలని అన్నారు.వికలాంగులకు ఇబ్బందులు తలెత్తకుండా ర్యాంపు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు.మంచి నీరు,టాయిలెట్ సక్రమంగా ఉండేలా చూడాలని ఎటువంటి ఇబ్బందులు సమస్యలు తలెత్తకుండా ముందుగానే చూసుకోవాలని అన్నారు.పరీక్ష కేంద్రాలకు మొబైల్ ఫోన్‌లకు అనుమతి లేదన్నారు.కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ పరిసరాల ప్రాంతాలోని జిరాక్స్ సెంటర్‌లను మూసి ఉంచాలని అన్నారు. కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్,ఆర్‌డివో శ్రీనివాస్‌రావు, పవన్‌కుమార్, జిల్లా విద్యాధికారి రాధకిషన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల వెనుకబాటుకు మూఢనమ్మకాలే కారణం

## భారత నాస్తిక సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్

*పెగడపల్లి - ప్రభాతవార్త :*

మహిళల వెనుకబాటుకు మూఢనమ్మకాలే కారణమని భారత నాస్తిక సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ అన్నారు. మండలంలోని నంచర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలిక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు సర్పంచ్ గోలి మహేందర్ రెడ్డి అధ్వర్యంలో మహిళల రక్షణ మూఢ నమ్మకాల నిర్మూలనపై అవగహన సదస్సు నిర్వహించారు.



ఈ సదస్సులో నరేష్ మాట్లాడుతూ బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను నివారించి వారి హక్కులను తెలియజేసేందుకే ఐక్యరాజ్య సమితి బాలికల దినోత్సావాన్ని ప్రకటించిందన్నారు. మహిళలు సమాజంలో మూఢ నమ్మకాలను విడిచి ఆత్మగౌరవంతో జీవిస్తూ ముందుకు సాగాల న్నారు. విద్య తోనే సమాజ అభివృద్ధి సాధ్య మవు తుందన్నారు. మూఢ నమ్మ కాలపై విద్యార్థులకు ఇంద్రజాల ప్రద ర్శనను నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు కిరణ్ కుమార్, నాయకులు కుంటాల శ్రీనివాస్, ఉపా ధ్యాయులు దైసీ రాణి, రజిత, గౌసుద్దీన్, లక్ష్మీ రాజ్యం, దేవదాస్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో బంగారుపథకం సాధించిన

# జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి

*తిమ్మాపూర్,ప్రభాతవార్త :*



తిమ్మాపూర్ మండలం ఎల్ఎమ్‌డీ కాలనీలో గల జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ నాలుగవ సంవత్సరం చదువుతున్న డబ్బేట భార్గవి ఈ నెల 7,8తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ లో 800మీటర్ల పరుగు పందెంలో బంగారు పథకం,400మీటర్ల పరుగు పందెంలో రజత పథకం సాధించి ఈ నెల 17న బెంగుళూర్ లో జరిగే జాతీయ స్థాయి అథ్లెటిక్స్ కు ఎంపిక అయినట్లు కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వానికి, మనసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినికి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కెఎస్ రావు, పీడీ వెంకటేశ్వర్‌రావు, హెచ్ఓడి ఆర్ జగదీషన్, విశ్వప్రకాష్, బాబు, సజన్‌రావు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాయి శ్రీనివాస హాస్పిటల్ 23వ వార్షికోత్సవ వేడుకలు

*మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :*



పట్టణంలో వైద్య వృత్తిలో కొనసాగుతున్న బెజ్జారపు శ్రీనివాస్ 23సం.ల క్రితం సాయి శ్రీనివాస హాస్పిటల్‌ను ప్రారంభించారు. అనాటి నుండి నేటి వరకు ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ప్రజల సమస్యలకు తగినటువంటి నిపుణులచే వైద్య పరీక్షలు నిర్వహించి ప్రజలకు వివిధ రకాల ఆరోగ్య సమస్యలు పరిష్కరించి ప్రజలకు ఆర్థిక భారం పడకుండా ఉండేందుకు వివిధ రకాల పరికరాలతో సులువుగా వైద్యం చేస్తున్న వైద్యుల బృందంని యాజమాన్యులు శ్రీనివాస్‌ను తెలంగాణ రాష్ట్ర మెడికల్ ఉపాధ్యక్షుడు డా.గంగాసాగర్ పాల్గొని వారిని అభినందించారు. ఈ సమావేశంలో రాజుప్రకాష్, మహేష్, అబ్దుల్ అఫీజ్, అందె మారుతి, మైలారపు లింబాద్రి, కటకం శంకర్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో వీఆర్ఏ మృతి

*మానకొండూర్, ప్రభాతవార్త:*



మండలంలోని ఊటూరు గ్రామానికి చెందిన మోతే కొమురయ్య వీఆర్ఏ (47)అనే వ్యక్తి గుండేపోటుతో మృతి చెదినట్లు మంగళవారం గ్రామస్తులు తెలిపారు. మృతుడు కొమురయ్యకు గుండెలో నొప్పి రావడంతో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెదినట్లు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు.

# చికిత్స పొందుతూ బాలిక మృతి

*పెగడపల్లి - ప్రభాతవార్త :*

మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన రామడుగు శ్రీనిధి(12) చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందింది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం రామడుగు శ్రీనిధి మానసిక స్థితి సరిగా లేక ఈ నెల 6 న ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఉరి వేసుకోగా కుటుంబ సభ్యులు గమనించి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందిదని తెలిపారు. మృతురాలు తల్లి అనిత ఫిర్యాదు మేరకు కేసూ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొక్కుల శ్వేత తెలిపారు.

# బండి సంజయ్ అనుచిత వాఖ్యలు చేశారంటూ దిష్టిబొమ్మ దగ్ధం

*ప్రభాతవార్త,గంగాధర*



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు,కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ ముఖ్యమంత్రి కేసిఆర్,కేటిఆర్‌లపై అనుచిత వాఖ్యలు చేశారంటూ మండల టిఆర్ఎస్ పార్టీ ఆద వ్ర్యంలో మంగళవారం దిష్టిబొమ్మ దహనం చేశారు. అనవసరంగా మాట్లాడి నోరు జారడం దిగజారుడు తనానికి పరాకాష్ట అన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మ చైర్మన్ తూం మల్లారెడ్డి,గంగాధర సింగిల్‌విండో చైర్మన్ వేముల బాస్కర్,టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు సుంకె అనిల్ తోట మహిపాల్,పెంచాల చందు,ఇప్పలపెల్లి మధు, సముద్రాల అజయ్, ఇప్పలపెల్లి మధు, మార్కెట్ కమిటి డైరెక్టర్,ల తిరుపతి, అఖిల్, నాయకులు ప్రవీణ , వెంకటేష్, శ్రీకాంత్, నగేష్,అంజి తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో పురుగుల మందు సేవించి రైతు ఆత్మహత్య

*ముత్తారం, ప్రభాతవార్త.*



ముత్తారం మండలం ఖమ్మంపల్లి పంచాయతీ పరిధి రంగయ్యపల్లి గ్రామానికి చెందిన చీదర్ల శ్రీనివాస్ (45) అనే రైతు సోమవారం పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. చీదర్ల శ్రీనివాస్ వ్యవసాయం చేసు కుంటూ తన కుటుంబాన్ని పోషిస్తుండేవాడు. అయితే అప్పటికే శ్రీనివాస్‌కు 19లక్షల రూపాయల వరకు అప్పు ఉండటంతో అతనికున్న రెండు ఎకరాల భూమిని అమ్మేసి 10 రూపాయల అప్పును తీర్చాడు. అయితే మిగిలిన 9లక్షల రూపాయల అప్పును తీరే ్చందుకే అదే గ్రామానికి చెందిన చీదర్ల రాజయ్యకు సంబంధించిన రెండు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేశాడు. పత్తి పంట వేయడంతో అకాల వర్షం కారణంగా పంట నష్టం జరిగింది. దీంతో మనస్థాపానికి గురైన శ్రీనివాస్ సోమవారం మధ్యాహ్నం ఇంట్లోనే పురుగుల మందు సేవించాడు. అది గమనించిన కుటుంబ సభ్యులు మంథని ఆసుపత్రికి తరలించాయి. ఈక్రమంలో శ్రీనివాస్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. శ్రీనివాస్‌కు భార్య, ఇద్దరు కుమారులున్నారు. ఈ మేరకు మృతురాలి భార్య చీదర్ల శ్రీలత ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ముత్తారం ఎస్ఐ బేతి రాములు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

# అనారోగ్యంతో యువకుడు మృతి

*రామగిరి,అక్టోబర్11,ప్రభాతవార్త*



సెంటినరీకాలనీ స్థానిక శ్రీ కోదండ రామాలయ ప్రధాన అర్చకులు వేణుమనోహరాచార్యులు కుమారుడు క్రాంతి మరణించారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సెంటినరీకాలనీలో గల శ్రీ కోదండ రామాలయ ప్రధాన అర్చకులు వేణు మనోహ రాచార్యులు పెద్ద కుమారుడు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతున్నాడు. ఈ క్రమంలో హైదరా బాద్‌లో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్సలు పొందుతు మంగళవారం తెల్లవారు జామున మరణించారు. కాగా విషయం తెలుసుకున్న పలువురు స్థానికులు రామగిరి మండలం సెంటినరీకాలనీలోని అర్చకులు వేణుమనోహరాచార్యులు ఇంటికి చేరుకొని నివాళ్ళు అర్పించారు.

# విషతుల్య ఆహారం తిని ఎద్దు మృతి

## -బాధిత రైతును అదుకోవాలని వేడుకోలు

*కోనరావుపేట,ప్రభాతవార్త*



కోనరావుపేట మండలం మామిడి పల్లి గ్రామానికి చెందిన కులేరు లక్ష్మన్‌కు చెందిన ఎద్దు విషతుల్య ఆహారం తిని మృతి చెందింది. ఎద్దు మృతి చెందడంతో రైతుకు రూ. 60 వేల వరకు నష్టం వాటిల్లిందనీ, ప్రభుత్వం తనను అదుకోవాలని బాధిత రైతు లక్ష్మన్ కోరాడు.

# మేధా ట్రస్ట్ ఉపకార వేతనాలు సద్వినియోగం చేసుకోండి

*కొడిమ్యాల ప్రభాత వార్త:*



ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మేధా ట్రస్ట్ హైదరా బాదు వారందించే ఉపకార వేతనాలు అంది పుచ్చు కోవాలని ట్రస్ట్ బాధ్యులు తెలిపారు. మంగళవారం కొడి మ్యాల ప్రభుత్వ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో మేధా ట్రస్ట్ బాధ్యులు లోహిత విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు అందించే ఉపకార వేతనాలను అందుకోవాలని వివరాలనువిద్యార్థులకు అవగాహన కల్పించారు. 10వ తరగతి చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు ఆన్లైన్లో అప్లికేషన్ చేసుకొని 10వ తరగతి సలబస్‌తో ట్రస్ట్‌వారు నిర్వహించే పరీక్షకు హాజరు కావాలని ప్రతిభచూపిన వారికి ఇంటర్మీడియట్, డిగ్రీ మరియు పైస్థాయిలో చదవడానికి ఉపయోగపడుటకు ఉపకారవేతనాలు ఉచిత హాస్టల్ సౌకర్యం ఆరోగ్య వసతులను కల్పిస్తుందని తెలిపారు. విద్యార్థులకు ఉన్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరాలన్నిటిని విద్యార్థులకు తెలియ పరిచారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పేద ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మీ వరం

## సాంస్కృతిక సారథి చైర్మన్,ఎమ్మెల్యే రసమయి

*తిమ్మాపూర్,ప్రభాతవార్త :*



పేద ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ వరమని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మాన కొండూర్ శాసన సభ్యులు డాక్టర్ రస మయి బాలకిషన్ అన్నారు. మంగళ వారం మండలం లోని మహాత్మా నగర్ గ్రామ పరిధిలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మానకొండూర్ నియోజకవర్గ పరిధిలోని గన్నేరువరం,శంకరపట్నం మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు.

# బాలికల సంరక్షణ కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలు

### జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

బాలికల శ్రేయస్సే భవిష్యత్తుకు మార్గం అని, బాలికల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికలు లింగ అసమానతలు ఎదుర్కొంటున్నారని, విద్యా, పోషణ, హింస బాల్య వివాహాలు లైంగిక శారీరక వేదింపులకు గురి అవుతున్నారని అన్నారు. లింగ సమానత్వంపై అవగాహన కల్పించాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ బాలికల రక్షణ కోసం అనేక కార్యక్రమాలను



చేపట్టిందని ఆడపిల్లల చదువు కోసం ప్రత్యేకంగా ఎస్సి, ఎస్టి, బిసి, మైనర్టీ గురుకులాలు ఏర్పాటు చేసిందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ఆడపిల్లల వివాహానికి కల్యాణ లక్ష్మి పథకం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. బాలికల సంరక్షణ కేంద్రం 1098 అందుబాటులో ఉంటుద న్నారు.



బాలికలపై దాడుల జరిగితే వెంటనే 1098 హెల్ప్ లైన్‌కు పోన్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డిడబ్ల్యుఓ లక్ష్మిరాజం, కౌన్సిలర్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, దేవదాస్, మానేరు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ రథానికి రూ. లక్ష విరాళం

మేడిపల్లి, ప్రభాతవార్త



ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎప్పుడు ముందంజలో ఉండే సీనియర్ రిపోర్టర్ మేన్నేని చంద్రశేఖర్‌రావు కొండాపూర్ గ్రామ పంచాయితీ వైకుంఠ రథానికి రూ. 1లక్ష విరాళంగా అందజేశారు. మండలంలోని కొండాపూర్ గ్రామంలో వైకుంఠ రథం కోసం తన తండ్రి మేన్నేని కాంతారావు, సోదరుడు శ్రీనివాస్‌ల జ్ఞాపకార్థం ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు. అనంతరం చంద్రశేఖర్‌రావు కుటుంబ సభ్యులను గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ అభిలాష్, గ్రామ పంచాయితీ అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తోట నారాయణ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని నిర్వహించే అభివృద్ధి పనులను అధికారులు అలసత్వం చేయావద్దని అన్నారు. గ్రామలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అందరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ దారిశెట్టి లావణ్యరాజేష్, వైస్ ఎంపీపీ చీటీ స్వరూప, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, ఎంపీడీవో నీరజ, అధికారులు, సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలిక దినోత్సవ వేడుకలను ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. బాలికల హక్కులు, చట్టాలు, హెల్ప్‌లైన్‌నంబర్ 1098నెంబర్, ఫోక్స్ చట్టం గురించి అవగాహన కల్పించారు. బాలికలు రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, సమానత్వపు హక్కు గురించి విద్యాహక్కు, బాల కార్మిక చట్టం, బాల్య వివాహాల చట్టం, బాలల రక్షణ చట్టాలను వివరించారు. అనంతరం మన హక్కులు, మన భవిష్యత్తుపై డ్రాయింగ్ కాంపిటేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడెల భూపతి, ఐసీడీఎస్ సూపర్‌వైర్ ప్రేమలత, హేమలత, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు అరుణ, పద్మ, రాజమణి, పుష్పలత, రమ, బదర్ సుల్తానా, హెల్ప్‌లైన్ మెంబర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం

కథలాపూర్, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం చైర్మెన్ వర్ధినేని నాగేశ్వర్‌రావు అధ్యక్షతన సమావేశం సోమవారం జరిగింది. పాలకవర్గంలో ఏపీ తెలంగాణలోని మార్కెట్ కమిటీల సందర్శన, వ్యవసాయ రంగంలోని ఆధునిక పద్దతులపై అవగాహన కొరకు సందర్శనకు వెళ్లేందుకు తీర్మాణం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ నాంపెల్లి లింబాద్రి, డైరెక్టర్లు దాసరి గంగాధర్, ఏజీబీ మహేందర్, ఎండి హైమద్, తిట్ల శంకర్, రాజరెడ్డి, వసంత, నరేందర్, రాజేశం, మెగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి వరాల రాంరెడ్డికి లేదు

ప్రభాతవార్త, గంగాధర

చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్‌ను విమర్శించే ఆర్హత వరాల రాంరెడ్డికి లేదని అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మ్యాక వినోద్ అన్నారు. గంగాధర మండలం అంబేద్కర్ భవనంలో విలేకరులతో మాట్లాడారు. సామాజిక మాధ్యమాలలో మెసేజీలు పెట్టడం, సరికాదని దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని అన్నారు. అభివృద్ధి అనేది టిఆర్ఎస్‌పార్టి వల్ల మాత్రమే సాధ్యం అన్నారు. అనవసరపు మాటలు మాట్లాడితే దళితసంఘాలు ఊరుకోవని అన్నారు. వెంటనే మానుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలోఒనాయకులు లింగాల దుర్గయ్య, సుంకె అని గంగాధర్ రఘు, దుబ్బల లక్ష్మణ్, గంగాధర



శ్రీనివాస్, శివరామకృష్ణ, అనిల్, సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.




## పోడు భూముల సర్వేపై అవగాహన

రామగిరి, అక్టోబర్11, ప్రభాతవార్త



రామగిరి మండలంలోని బేగంపేట్ గ్రామంలో పోడు (ఫారెస్ట్) భూములకు సంబంధించిన సర్వేపై అవగాహన సదస్సును గ్రామా పంచాయితీ కార్యలయంలో సర్పంచ్ బుర్ర పద్మ అధ్యక్షతన అటవీశాఖ, రెవెన్యూశాఖ, పంచాయితీ రాజ్‌శాఖ అధికారులు సయుక్తంగా కలిసి నిర్వహించారు. వివరాల్లోకి వేళ్ళితే మంగళవారం రామగిరి మండలంలోని బేగంపేట్ గ్రామా శీవారులో గల పోడు (ఫారెస్ట్) భూములకు సంబంధించి మొదట బేగంపేట్ గ్రామ కార్యలయంలో గ్రామా కమీటిలతో అవగాహన సదస్సును నిర్వహించారు. బేగంపేట్ గ్రామా శీవారులో గల పోడు (ఫారెస్ట్) భూములను తాము సాగు చేసుకుంటున్నట్లు బేగంపేట్ గ్రామంకు చెందిన 245, కల్వచర్లకు చెందిన 15, లొక్కకేసారంకు చెందిన 1, మొత్తం 261 సాగు దారుల నుంచి దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. అయితే వారు ఎక్కడ సాగు చేస్తున్నారు. వాటి పూర్తి వివరాలను అటవీశాఖ, రెవెన్యూశాఖ, పంచాయితీ రాజ్‌శాఖ అధికారులు సయుక్తంగా కలిసి పూర్తి స్థాయిలో షెడ్యూల్ ప్రకారం ఆర్ఐ విచారించి పూర్తి వివరాలను మోబైల్ అప్లికేషన్‌లో నమోదు చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ రామోహన్, అటవీశాఖ, రెవెన్యూ శాఖ, పంచాయితీ రాజ్‌శాఖ అధికారులున్నారు.

## క్రమశిక్షణలో విధులు నిర్వహించాలి

### :జీయం ఎన్‌వికె శ్రీనివాస్

రామగిరి, అక్టోబర్11, ప్రభాతవార్త



ప్రతి కార్మికుడు తమకు కేటాయించిన పని స్థలాల్లో క్రమశిక్షణతో విధులను నిర్వహించాలని ఏపిఎ(ఆర్జీ3)ఇంచార్జీ జీయం ఎన్‌వికె. శ్రీనివాస్ మంగళవారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజేక్టులో విధులు నిర్వహిస్తూ ఇటీవలే అన్‌ఫిట్ అయ్యిన ముగ్గురు కార్మికులు కుటుంబ సభ్యులకు కారుణ్య నియామక పత్రాలను ఏపిఎ జీయం ఎన్‌వికె శ్రీనివాస్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే ఆర్జీ3, ఏపిఎలోని మొత్తం 802 మందికి కారుణ్య నియామక పత్రాలను అందివ్వడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరు నిత్యం క్రమం తప్పకుండా విధులకు హాజరైతూ, క్రమశిక్షణతో పాటు రక్షణలు పాటిస్తూ విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీబిజీకేఎస్ నాయకులు రామ్మూర్తి, అధికారుల సంఘం ప్రతినిధి వెంకటేశ్వర్లు, ఏరియా సర్వే అధికారి జైనుల్లా, డివైపిఎం రవీందర్ రెడ్డి, కావూరి మారుతి, రాజేషం తదితరులున్నారు.

## పౌష్టిక ఆహారంతో ఆరోగ్యం మేలు

ఓదెల, ప్రభాత వార్త:

మహిళలు పౌష్టిక ఆహారం తీసుకోవడం వలన ఆరోగ్యానికి మేలు జరుగుతుందని ఓదెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ లావణ్య తెలిపారు. ఓదెల మండలంలోని భీమరపల్లి గ్రామంలో మంగళవారం ఓదెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ లావణ్య ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లావణ్య మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ.... పౌష్టిక ఆహారం తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటారని, పౌష్టిక ఆహారం తీసుకోవడంతో ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా ఉంటారని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రవీందర్, ఏఎన్ఎం రాజలక్ష్మి, ఆశ వర్కర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అవినీతి చూడలేక ఉపసర్పంచ్ రాజీనామా

**-శివంగలపల్లి ఉపసర్పంచ్ బాబాయి నిర్ణయం**
**-ఎంపీడీవోకు రాజీనామా పత్రం అందజేత**
**-మండలంలో చర్చనీయాంశం**

కోనరావుపేట,ప్రభాతవార్త



గ్రామానికి సేవా చేయాలనే సంకల్పంతో వచ్చిన తనను అవినీతి పనులకు మద్దతు తెలిపాలని ఇబ్బందులకు గురి చేసిన సర్పంచ్ విధానాలు నచ్చన తన పదవికి రాజీనామ చేసినట్లు ఉపసర్పంచ్ బెజగం బాబాయి తెలిపారు.మంగళవారం కోనరావుపేట మండలం శివంగాలపల్లి ఉపసర్పంచ్ బెజగం బాబాయి తన పదవికి రాజీనామ చేస్తున్నట్లు ఎంపీడీవో రామకృష్ణకు అందజేశారు. అనంతరం విలేకర్లతో ఆమె మాట్లాడుతూ ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్న తనను సర్పంచ్ సురేష్‌యాదవ్ అవినీతి పనులకు చెక్కుల పై సంతకాలు పెట్టాలని ఇబ్బందులకు గురి చేసేవాడని, దళిత మహిళ అని చూడకుండా మానసికంగా ఇబ్బందులకు గురి చేయడంతో పాటు సర్పంచ్ ఆగడాలను భరించలేక తన పదవికి రాజీనామ చేస్తున్నట్లు ఆమె ఆవేధన వ్యక్తం చేశారు. తన రాజీనామ ఆమోదం చేయాలనీ ఎంపీడీవో రామకృష్ణను కోరినట్లు బాబాయి తెలిపారు. గ్రామస్తులు తన పై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకోనందుకు తనను క్షమించాలనీ ఆమె కోరారు. కాగా సర్పంచ్ ఇబ్బందులు తాళలేక, అవినీతి పనులు చూడలేక ఉపసర్పంచ్ రాజీనామ చేయడంతో మండలంలో చర్చనీయాంశంగా మారింది.

## మునుగోడు ఎన్నికల ప్రచారంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



మునుగోడు ఉప ఎన్నికల్లో చౌటుప్పల్ మున్సిపల్‌లోని 9,10 వార్డుల్లోని బుడగ జంగాల కాలనీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ పథకాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట బుడగ జంగాల రాష్ట్ర ఉపాధ్యాక్షులు వానరాసి తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యల్ని పరిష్కరించాలి

**- మాజీ ఎంపీపీ పెంటయ్య**

చందుర్తి, ప్రభాతవార్త :



రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని చందుర్తి మాజీ ఎంపీపీ, రైతు సంఘం మండలశాఖ అధ్యక్షులు చిలుక పెంటయ్య అన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో మంగళవారం చందుర్తి తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చిలుక పెంటయ్య మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం వెంటనే రుణమాఫీని అమలు చేయాలన్నారు. గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని, ధరణి సమస్యలు పరిష్కరించాలని, ధాన్యం కొనుగోళ్ల ఇబ్బందులను పరిష్కరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అధిక వర్షాపాతం వల్ల పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. అడవి వన్యప్రాణుల నుంచి పంటలకు రక్షణ కల్పించాలని, సిరిసిల్ల జిల్లాలో విద్యుత్ సెస్ సంస్థను రద్దుచేసి ఎన్‌పిడిఎల్‌లో కలపాలని వినతిపత్రం అందజేశారు. ధాన్యం కొనుగోలు డబ్బులను వెంటనే అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు రాజేశం, మహేష్, కొండయ్య, సాయి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బద్దిపోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి అనుబంధ ఆలయమైన బద్దిపోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. అమ్మవారికి నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆటపాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకుని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్దిపోచమ్మకు భక్తులు ఒడిబియ్యం, కల్లుసాక పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. భక్తుల రద్దీతో బద్దిపోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిటకిటలాడాయి.

## ఆదర్శ పాలకుడు జగిత్యాల కలెక్టర్ రవి

**కలెక్టర్ రవికి సీనియర్ సిటీజన్ల సన్మానం**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రామీణ స్వచ్ఛ భారత్ మిషన్ అమలులో జాతీయ స్థాయిలో దేశంలో రెండో ర్యాంకులో జగిత్యాల నిలవగా,జిల్లా కలెక్టర్ రవి గుగులోతు జాతీయ అవార్డు పొందిన సందర్భంగా జిల్లా తెలంగాణ ఆల్ సీనియర్ సీటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో కలెక్టర్ రవిని పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు.ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రామీణ స్వచ్ఛభారత్ మిషన్‌లో జిల్లాల కేటగిరీలో దేశంలో రెండో స్థానంలో జగిత్యాల నిలువవడానికి కలెక్టర్ రవి ఆదర్శ పాలనకు నిదర్శమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సీటిజన్స్ జిల్లా అధ్యక్షుడు జిఆర్‌దేశాయ్,జిల్లా ప్రదాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యాక్షులు బొల్లం విజయ్,పిసి హన్మంత్ రెడ్డి,సంయుక్త కార్యదర్శులు జి.రాజ్‌గోపాల్ చారి,డిండిగాల విఠల్,కోశాదికారి వి.ప్రకాష్, మానాల కిషన్,కొయ్యాడ సత్యనారాయణ, దేవేంధర్‌రావు, నారాయణ, పురుషోత్తంరావు, అశోక్ రావ్,బి.కరుణ,పబ్బా శివానందం,రాజ్ మోహన్, రఘుపతి,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

**-బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దెగావత్ తిరుపతి**

రుద్రంగి, ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దెగావత్ తిరుపతి అన్నారు. మంగళవారం ఉమ్మడి మానాల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన అనారోగ్య సమస్యలతో చికిత్సలు పొందిన ఏడుగురు లబ్ధిదారులకు సుమారుగా 3 లక్షల 47 వేల రూపాయల చెక్కులను వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య వివిధ గ్రామాల సర్పంచ్‌లతో కలిసి దెగావత్ తిరుపతి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూత అందించడం బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. పేదలకు కూడా కార్పోరేట్ స్థాయిలో వైద్యం అందాలనే ఉద్దేశ్యంతో సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా సహకారం అందిస్తునా న్నరని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు సిద్ధంగా ఉందన్నారు. అర్హులైన ప్రతిఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంథని ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో మంగళ వారం ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్స్‌పాల్ ఎండి తాహెర్ హుస్సేన్ మాట్లాడుతూ సమాజాన్ని ముందుకు తీసుకెళ్లటంలో బాలికలే ముందుండాలన్నారు. బాలుని చదువు అతని వరకే ఉంటుందని బాలిక చదువు ఇంటిని సమాజాన్ని ప్రభావితం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ లక్ష్మినారాయణ, అధ్యాపకులు కృష్ణ,, సతీష్, అమర్నాత్, ముకుందం, పద్మయ్య, మానసతో పాటు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధిమార్గాలను ఎంచుకోవాలి

**- జడ్పీచైర్మన్ పుట్ట మధు**

మంథని - ప్రభాతవార్త



యువత కేవలం ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని మరికొంత మంది నిరుదో ్యగులకు ఉపాధి చూపాలని జడ్పీ చైర్మన్ పుట్ట మదు అన్నారు. మంగళవారం స్తానికఅంబేద్కర్ చౌరస్తాలో రషి ్మక ప్రకృతి గ్రామీణ గానుగ నూనె, డ్రైఫూట్స్ షాపును ఆయన ప్రారంభించారు. ఈ స ందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి నుండి తయారైయ్యే కానుగ నూనె ఆరోగ్యానికి మంచిదన్నారు. యువత స్వయం కృషిత పైకి ఎదగాలన్నార. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, అంకరి కుమార్, వల్లూరి ప్రభాకర్,ఆజ్మీరా దయారాజ్, ప్రసాద్, రమేశ్ ,నిర్వాహకుడు కేసారపు రవి తదితరులుల పాల్గొ ్నన్నారు.

## బోధన సిబ్బందికి యుప్ టివి అధినేత తాత్కాలిక ఆర్థిక సహాయం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం ఘన్ముకుల మోడల్ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులకు సైన్స్, గణితం, ఇంగ్లీష్‌లపై స్పెషల్ స్కిల్స్ కోసం పనిచేస్తున్న బోధన సిబ్బందికి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వేణు గోపాల్ రెడ్డి వేతనాలు ఇచ్చేందుకు ఇబ్బందిగా ఉన్నందున విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు దాతలను కోరడం జరిగింది. అందులో భాగంగా తాత్కాలిక ఆర్థిక సహాయంను మంగళవారం యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి సూచన మేరకు ప్రతినిధుల పైన శ్రీధర్, నారాయణ, కుమార్, వంశీతో పాటు తదితరులు ప్రిన్సిపాల్‌కు 42,000 విలువ గల చెక్కును అందజేశారు.

మెటుపల్లి వార్త

# మునగోడులో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయం ఖాయం

**- ఎమ్మెల్యే రసమయి**

తిమ్మాపూర్,ప్రభాతవార్త :

మునుగోడు లో టీఆర్ఎస్ విజయం ఖాయం అని మానకొండూర్ ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. మునుగోడు అసెంబ్లీ ఉప ఎన్నికల్లో దొనిపాముల ఎంపీటీసీ పరిధి ప్రచార బాధ్యులుగా ఉన్న రాష్ట్ర సంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో దోనిపాముల గ్రామంలో మంగళ వారం గ్రామ ఇంచార్జీలు అందరూ ప్రతి గడప,గడపకు వెళ్లి సీఎం కేసీఆర్ చేస్తున్న పలు సంక్షేమ పథకాలు రైతు బంధు, రైతు భీమా, ఆసరా పెన్షన్లు, కళ్యాణ లక్ష్మీ, అమలు దేశంలో ఏ రాష్ట్రంలో ఈ పథకాలు లేవని ప్రజలకు



వివరిస్తూ ప్రతి గడప,గడపకు వెళ్లి అర్థమయ్యే విధంగా వివరిస్తూ ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలు వారి మనోభావాలు మాతో పంచుకుంటూ మునుగోడు నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నదని, దీనికి కారణం ఎమ్మెల్యేగా ఉండి మమ్మల్ని పట్టించుకోకుండా తన స్వార్థం కోసం మరో పార్టీలో చేరి ఈ ఉప ఎన్నికకు కరణమైన రాజగోపాల్‌రెడ్డిని ఓడిస్తామని ప్రజలు స్వయంగా చెప్పడం నిజంగా మనుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయం సాధించడం ఖాయం అని అంటున్నారు. ఇందులో ఇన్చార్జీలు వంతడుపుల సంపత్, కొయడ మురళి, పారునంది జలపతి, గాజా సాగర్, పిస్కా మహేష్, కనకం జోసఫ్, కొమ్ము సంపత్, దుర్గం అశోక్, దుప్పు తిరుపతి, నాంపెల్లి ఆదిత్య, తదితరులు పాల్గొన్నారు.

## దారి మళ్ళింపుతో మల్యాల మార్గంలో పెరిగిన బస్సుల రద్దీ

మల్యాల, ప్రభాత వార్త:

కరీంనగర్ - జగిత్యాల ప్రధాన మార్గంలోని గంగాధర సమీపంలో గల రైల్వే ట్రాక్ మరమ్మత్తు పనుల దృష్ట్యా ఈనెల 11 నుండి 18 వరకు ఈ మార్గంలో రాకపోకలను మళ్ళించడం వల్ల కరీంనగర్, హైదరాబాద్, నిజామాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్ళే ఆర్టీసీ బస్సులను దారి మళ్ళించారు. దీంతో మల్యాల క్రాస్ రోడ్డు నుండి మల్యాల, పెగడపల్లి, గోపాల్ రావు పేట ద్వారా గంగాధరకు చేరుకునేలా బస్సులు నడుపుతున్నారు. అంతేకాకుండా మల్యాల నుండి తాటిపల్లి, ర్యాలపల్లి, బూరుగుపల్లి ద్వారా గంగాధరకు వెళ్ళే దారిలో కూడా బస్సులు వెళ్తున్నాయి. దొంగల మర్రి కమాన్ ద్వారా నాచుపల్లి, నల్లగొండ, వేములవాడ, బోయిన్‌పల్లి గ్రామాల మీదుగా కూడా వాహనాలు దారి మళ్ళించారు. దీంతో మల్యాల మండల కేంద్రంతో పాటు మానాల తక్కళ్ళపల్లి, తాటిపల్లి, బూరుగుపల్లి, రాళ్ళపల్లి గ్రామాలలో రోడ్డుపై బస్సుల రద్దీ పెరిగింది. హైవే మార్గంలో వెళ్ళాల్సిన వాహనాలన్నీ ఈరెండు దారుల వల్ల వెళ్ళడంతో ఆయా గ్రామాల రోడ్లన్నీ బిజీగా మారిపోయాయి. ఏ దారి నుండి ఏ గ్రామం నుండి వెళ్ళాలో తెలియక తికమక పడుతున్నారు. పలుచోట్ల డ్రైవర్లు స్థానికులు అడిగి దారి తెలుసుకుని వెళ్తున్నారు. ఇక రాత్రిపూట సంగతి అర్థం చేసుకోవచ్చు. మల్యాల మండల కేంద్రంలో ఆయా గ్రామాల్లో బస్సుల రాకపోకల రద్దీ పెరగడంతో రోడ్లపై దుమ్ము వ్యాపిస్తుంది. వారం రోజుల పాటు ఈ దారిన వెళ్ళే వాహన చోదకులకు సరైన సూచికలను అధికారులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

## డ్రైనేజిలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించి పారిశుద్ధ్యం పాటించాలి

**-అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

డ్రైనేజిలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించి పారిశుధ్యం పాటించాలని అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ తెలిపారు. మంగళవారం పట్టణంలోని 12వ వార్డులో, 13వ వార్డులో అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ పర్యటించి పారిశుధ్య పనులను, కుబుసింగ్ కుంట పార్కును పరిశీలించారు. ఈ సందర్భంగా



ఆమె మాట్లాడుతూ మురికి కాలువలు అవసరమున్న చోట మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని కుబ్‌సింగ్ కుంట పార్క్‌లో ఒపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని ఫౌండేషన్ ఏర్పాటు చేయాలని పార్క్‌లో నీరు వస్తున్నదని తగు చర్యలు తీసుకుని నీరు వెళ్ళిపోయేలా మురికి కాలువ కట్టించాలని సూచించారు. ఏడవ వార్డులో కొత్తగా కడుతున్న మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించారు. డిసెంబర్‌లోగా మొత్తం మార్కెట్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ సమ్మయ్య, ఏఈ అరుణ్‌కుమార్, ముజిబ్, కౌన్సిలర్ మన్నెఖాన్, షాకీర్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

పట్టణంలోని బంటుపేటలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో సిడిపిఒ తిరుమల దేవి ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవంను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ బాలికల భద్రత రక్షణ చట్టాల గురించి వివరించారు. అలాగే బాలికలు పౌష్ఠికాహారం ఏ విధంగా తీసుకోవాలో వారి జాగ్రత్తల గురించి వివరించారు. విద్యలో మంచి నైపుణ్యం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజన్న, అంగన్‌వాడీ టీచర్లు సుమ, లావణ్య, సుజాత, అనురాధ, విజయలక్ష్మి, స్రవంతి, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలను అన్ని విధాలుగా ఆదుకుంటా

**- దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు)**

జమ్మికుంట, ప్రభాత వార్త:



అనాధ పిల్లలను అన్ని విధాలుగా ఆదుకుంటానని దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో గల స్పందన అనాధాశ్రమంలోని బాలికలకు జమ్మికుంట పట్టణంలోని నందిని డ్రెస్సెస్ అధినేత పాకాల నరసింహా రెడ్డి సహకారంతో బాలికలను మంగళవారం దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అనాధులైనటువంటి బాల బాలికలను అన్ని విధాలుగా ఆదుకుంటానని తెలిపారు. అదే విధంగా బర్త్ డేలు కానీ వివిధ కార్యక్రమాలు పిల్లలచే నిర్వహించి కేక్‌కట్ చేస్తూ చలామని అవుతున్న నాయకులు గాని ఇతరులు గాని అలా చేయడం చాలా బాధ కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మానుకోని వారికి కావాల్సిన నాణ్యమైన విద్యకై నాణ్యమైన భోజనానికై వాళ్ళకు కావాల్సిన కనీస అవసరాలను తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పందన అనాధాశ్రమం నిర్వాహకులు గోపరాజు వీరస్వామి, భారత రాష్ట్ర సమితి యువజన విభాగం హుజురాబాద్ నియోజకవర్గం నాయకులు అంబాల రాజు, యువ నాయకులు బండారి ప్రశాంత్, అంబాల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ గెలుపుకై ప్రచారం నిర్వహిస్తున్నా

**-టిఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్**

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మునుగోడు నియోజకవర్గంలో టిఆర్ఎస్ గెలుపుకై ప్రచారం నిర్వహిస్తున్నామని టిఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మునుగోడు అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపుకై పుట్టపాకలో ఇంటింటికి తిరుగుతూ టిఆర్ఎస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసేలా చైతన్యపరుస్తున్నట్లు తెలిపారు. కాగా ఇంచార్జిగా ఎమ్మెల్సీ రమణ ఇంచార్జిగా ఉండగా టిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ ఎంపిటిసి ఆకుతోట రాజేష్, టిఆర్ఎస్ నాయకులు మేకల సతీష్, సింగారపు ఆశోక్, సిద్ద బాలరాజ్, మల్లాపూర్ టిఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, మల్లాపూర్ మాజీ జడ్పిటిసి దేవా మల్లయ్య, సీనియర్ నాయకులు యూత్ నాయకులు పాల్గొన్నారు.

## హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

**-మహిళ కాంగ్రెస్ పట్టణాధ్యక్షురాలు భవితారాణి**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



నియోజకవర్గంలో విషజ్వరాలు సంబంధం లేకుండా ప్రబలుతున్నాయని వెంటనే హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని మహిళ కాంగ్రెస్ పట్టణాధ్యక్షురాలు అందె భవితారాణి తెలిపారు. మంగళవారం పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో విషజ్వరాలు విపరీతంగా పెరిగిపోయి వయసుతో సంబంధం లేకుండా ప్రజలు డెంగ్యూ లాంటీ జ్వరాల బారిన పడి మరణిస్తుంటే అధికారులు, అధికార పార్టీ నాయకులు మిన్నకుండ ఉండడం బాధకరమని తెలిపారు. నియోజకవర్గంలోని పట్టణాల్లో పలు ప్రాంతాల్లో పారిశుధ్యం సరిగా నిర్వహించకపోవడం, ఎక్కడికక్కడ వర్షపు నీరు నిలిచిపోవడం వల్ల దోమలు, క్రిములు ఏర్పడి ప్రజలు విష జ్వరాలతో అవస్థలు పడుతూ ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సి వస్తుందని సంబంధితాధికారులు, నాయకులు పట్టించుకోవడం లేదన్నారు. ఈ సమస్య జగిత్యాల జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారులు పరిశీలించి సమస్య పరిష్కారానికి, విష జ్వరాల కట్టడికి సంబంధితాధికారులకు సలహాలు, సూచనలు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి బాస చిన్నమ్మ, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నిర్మల, లక్కిడి నర్సక్క, ఏ.లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సీనియర్ నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపి అర్వింద్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు మిట్టపల్లి కృష్ణమూర్తి కుమారుడు చిన్న వయసులో ఇటీవల మృతి చెందగా ఎంపి అర్వింద్ ధర్మపురి మంగళవారం కృష్ణమూర్తిని ఆయన నివాసంలో మంగళవారం పరామర్శించి తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. అలాగే పట్టణానికి చెందిన వ్యాపారవేత్త గుంటుక రాజగోపాల్ ఇటీవల మృతి చెందగా రాజగోపాల్ కుటుంబ సభ్యులను ఎంపి ఆర్వింద్ పరామర్శించి తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయా కార్యక్రమాలో బిజెపి జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ, రాష్ట్రకార్యవర్గ సభ్యులు సాంబారి ప్రభాకర్, పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, నాయకులు జెఎన్.సునీత వెంకట్, సురభి నవీన్, ఇల్లెందుల శ్రీనివాస్, గుంటుక సదాశివ్, కౌన్సిలర్లు సుఖేందర్ మీనా, జక్కని సుజాత కుందన్, యాదగిరి బాబు, నరేంధర్‌రెడ్డి, సుంకెట విజయ్, రమేష్‌యాదవ్, రఘు, బండారి రమేష్, శ్రీకాంత్, భీమనాతి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధి లక్ష్యంగా విద్యార్థి యువత కృషి -కొండేల మారుతి

మంథని - ప్రభాతవార్త



సమాజాబివృద్ధి కోసం విద్యార్థి యువత ఆధ్వర్యంలో మరింత కృషిచేయటానికి సమరం శంఖం పూరిస్తామని మంథని విద్యార్థి యువత అధ్యక్షుడు కొండేల మారుతి అన్నారు. మంగళవారం విద్యార్థి యువత 40వ అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఫ్రెండ్స్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశలో ఆయన మాట్లాడారు. నలభై సంవత్సరాల క్రితం ప్రజాసంక్షేమమే స్ఫూర్తిదాయకంగా ఏర్పాటైన మంథని విద్యార్థి యువత ఆధ్వర్యంలో అనేక స్వచ్ఛంద సేవా కార్యాక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. వీటిలో భాగంగా విద్యా, వైద్య, సాంస్కృతిక, క్రీడా, సామాజిక ప్రయోజిత కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. నేటినుండి సామాజిక సమైక్య శతమానం భవతి కోణంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించటం జరగుతుందన్నారు. నలభై సంవత్సరాల నుండి విద్యార్థియువత స్వచ్ఛంద సంస్థకు మద్దతు ఇచ్చిన అన్ని రంగాల వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే కాలంలో మరిన్ని సేవా కార్యాక్రమాలు అందరి సహకారంతో నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురి అథితులను సన్మానించారు ఈ కార్యక్రమంలో తంగళ్లపల్లి మధూకర్ చందుపట్ల సుధాకర్‌రెడ్డి, బాస్కర్‌రావు, వెంకటరెడ్డి, భోగోజు శ్రీనివాస్,, మేకల మల్లేశం, రాజమౌళిగౌడ్, ఆజీంఖాన్, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## మోడీ క్రికెట్ కప్ విజేత అగ్గి లెవెన్ జట్టు

మంథని - ప్రభాతవార్త



గత 10రోజుల నుండి మంథని క్రీడామైదానంలో జరుగుతున్న మోడీ క్రికెట్ కప్ టోర్నమెంట్ విజేత మంథనికి చెందిన అగ్గి లెవెన్ జట్టు విజేత నిలిచి రూ.2లక్షల ప్రైజ్‌మని కైవసం చేసుకుంది. మంగళవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో అగ్గి లెవన్‌తో డిజికె లెవెన్ జట్టు పోటీపడగా చివరి ఓవర్ వరకు సాగిన మ్యాచ్‌లో 4వికెట్ల తేడాతో అగ్గిలెవెన్ జట్టు విజయం సాధించింది. కాగా విజేత జట్టుకు టోర్నమెంట్ నిర్వాహకుడు, బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి చందుపట్ల అనసూయమ్మ ట్రస్టు ద్వార ట్రోఫీతో పాటు రూ.2లక్షల ప్రైజ్‌మనీని అందించగా, రన్నర్ జట్టుకు ట్రోఫీతో పాటు రూ.70వేల ప్రైజ్‌మనీని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీసుకరావటానికి ఇలాంటి టోర్నమెంట్లు చాలా ఉపయోగపడుతాయన్నారు. మోడీ క్రికెట్‌కప్‌ను విజయవంతం చేసిన క్రీడాకారులకు, నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలిపారు. క్రీడాస్ఫూర్తితో క్రీడలు నిర్వహించుకోవాలన్నారు. విజేత జట్టును ప్రత్యేకంగా అభినందించారు. బిజెపి నాయకులు భోగోజు శ్రీనివాస్, చిలువేరి సతీష్, కోరబోయిన మల్లిక్, ఆర్గనైజర్లు టి. రాజు, గీట్ల సమర, రిత్విక్, విరాట్, మనోజ్, సాగర నాగపురి శ్రీనివాస్, నాంపల్లి రమేశ్, రేపాక శంకర్ పాల్గొన్నారు.

## పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి

చొప్పదండి ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్‌కు ప్రపంచ మేధావిగా గుర్తింపు ఉందని ఆయన అందించిన సేవలు మన భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచి ఉంటాయని, తెలంగాణ జాగృతి ఆరోగ్యవిభాగం జిల్లా కన్వీనర్ మ్యాకల తిరుపతి అన్నారు. ఈ మేరకు ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఢిల్లీలో నూతనంగా నిర్మించే పార్లమెంట్ భవనానికి కేంద్రప్రభుత్వం అంబేద్కర్ భవనంగా నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. డా.బి.ఆర్. అంబేద్కర్ కొందరి వాడు కాదని సమాజంలోని అన్ని వర్గాలకు చెందిన వారని అన్నారు. కేంద్రప్రభుత్వం తక్షణమే స్పందించి నూతనంగా నిర్మించే పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని అన్నారు. లేకుంటే అందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

# కాలేయ వ్యాధి బాలుడికి మంత్రి కేటిఆర్ భరోసా

- వైద్యానికి రూ.3 లక్షల ఎల్‌వోసి మంజూరు..

తంగళపల్లి, ప్రభాతవార్త



తంగళపల్లి మండలంలోని లక్ష్మీపూర్‌కు చెందిన చింతలపల్లి భాస్కర్‌రెడ్డి కుమారుడు సిద్ధార్థరెడ్డి(3) గత కొన్ని రోజులుగా కాలేయ వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న మంత్రి కేటిఆర్ స్పందించి, వైద్యానికి భరోసా ఇచ్చారు. ఈ మేరకు సోమవారం రాత్రి ప్రగతి భవన్‌లో 3 లక్షల ఎల్‌వోసి మంజూరు పత్రం సీనియర్ నాయకుడు మిట్టపల్లి జవహర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు నల్లగొండ ప్రవీణ్‌గౌడ్, మునిగె ప్రభాకర్, నాయిని సాయికృష్ణ, బద్దం భూపతిరెడ్డి తదితరుల సమక్షంలో అందజేశారు. ఎల్‌వోసి మంజూరు పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు బాధితుని కుటుంబ సభ్యులు, లక్ష్మీపూర్ గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పెంచిన ఇంటి పన్నులు వెంటనే తగ్గించాలి

చొప్పదండి ప్రభాతవార్త



భారతీయ జనతాపార్టీ చొప్పదండి పట్టణశాఖ ఆధ్వర్యంలో చొప్పదండి మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజేపి చొప్పదండి పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ మాట్లాడుతూ మేజర్ గ్రామ పంచాయతీగా ఉన్న చొప్పదండిని మున్సిపాలిటిగా చేసి అడ్డుగోలుగా ఇంటి పన్నులు వసూలు చేయడం సరికాదని, కనీస సౌకర్యాలు కూడా అందించడంలో విఫలమైన మున్సిపల్ యంత్రాంగం కరోనా బారిన పడి మూడు సంవత్సరాలుగా ఆర్థిక ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలపై ఆర్థికభారం మోపుతున్నారనీ, వెంటనే పెంచిన ఇంటి పన్నులను తగ్గించి పట్టణ ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో మున్సిపాలిటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. బిజేపి చొప్పదండి పట్టణ ప్రధాన కార్యదర్శి గుండేటి వెంకటరమణ, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యాక్షురాలు దండె రమాదేవి, బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మంచికట్ల మల్లేష్, గుర్రం సమర్, పట్టణ ఉపాధ్యక్షులు గుండేటి శివశంకర్, యువమోర్చా పట్టణ అధ్యక్షులు తాడూరి శివకృష్ణ, బిజెవైఎం ప్రధాన కార్యదర్శి అనుకారి సాయిక్రిష్ణ, కిసాన్ మోర్చా అధ్యక్షులు బొడిగే సురేష్, రాజన్నల తిరుపతి, వడ్లూరి సుధాకర్, గుంటి స్వరూప పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారునికి సన్మానం

మంథని రూరల్ - ప్రభాతవార్త



తెలంగాణ ఉద యమకారుల సంఘం పెద్దపల్లి జిల్లా కార్యదర్శిగా నియమితులైన మంథని కిచెందిన వేల్పుల గట్టయ్యను మంగళవారం తెలంగాణ ఉద్యమ కారులు ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో గట్టయ్య చూపిన తెగువను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంథని సంపత్, కుంట బద్రి, నక్క శేఖర్, మంథని కుమార్,శ్యాం, మెరుగు హరీష్, తాళ్లపల్లి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- ఎంపీపీ పడగల మానస

తంగళపల్లి, ప్రభాతవార్త



మండల అభివృద్ధికోసం ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ పడగల మానసరాజు అన్నారు. మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయ ఆవరణలో మంగళవారం ఎంపీపీ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వాడీవేడీగా కొనసాగింది. ఇందులో భాగంగా పలు గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపిటిసిలు తమ గ్రామాల్లోని పిల్లలు చదువుకోవడానికి వేరే ప్రాంతాలకు వెళ్లడానికి సరైన బస్సు సౌకర్యం లేకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే ఆ సమస్యను పరిష్కారం చేయాలని కోరారు. చిన్నలింగాపూర్ ఎంపిటిసి బైరినేని రాము మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన స్యాగ భాగ్య ఉపాధిహామీ పనిచేస్తున్న సమయంలో తన కాలుకు గడ్డపార దిగడంతో ఆమెకు ఇప్పటివరకు ప్రభుత్వం తరపున ఎటువంటి సహాయం అందలేదన్నారు. ఈజీఎస్‌లో భాగంగా తమ గ్రామానికి చెందిన స్యాగ భూమయ్య బర్ల షెడ్డు నిర్మించుకుంటే ఇంతవరకు దాని బిల్లు రాలేదని, వెంటనే ఆ సమస్యను పరిష్కరించాలని కోరారు. రేషన్‌కార్డుల సమస్య, పెన్షన్ల సమస్య గ్రామాల్లో బాగా ఉందని వెంటనే దానిని పరిష్కారం చేయాలని చెప్పారు. అంకిరెడ్డిపల్లి ఎంపీటీసీ రాగుల రాజిరెడ్డి మాట్లాడుతూ తమ గ్రామానికి బస్సు సౌకర్యం లేదని, అలాగే విద్యుత్ సమస్య గత కొన్ని రోజుల నుండి ఉందని, వెంటనే ఆ సమస్యలను పరిష్కారం చేయాలని తెలిపారు. చీర్లవంచ సర్పంచ్ జక్కుల రవీందర్ మాట్లాడుతూ తంగళపల్లి గ్రామం నుండి తమ గ్రామం చీర్లవంచ వరకు, రోడ్డంతా గుంతలు గుంతలుగా మారిందని, వెంటనే ఆ గుంతలను పూడ్చాలని మాట్లాడారు. గండిలచ్చపేట, ఎంపిటిసి జంగిటి అంజయ్య, రాళ్లపేట సర్పంచ్ బాలసాని పర్శరాములు మాట్లాడుతూ తమ గ్రామాలకు ఖచ్చితంగా బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, జిల్లెల్ల సర్పంచ్ మాట్ల మధు మాట్లాడుతూ గతంలో తమ గ్రామం జిల్లెళ్ల నుండి ముస్తాబాద్‌కు ప్రతిరోజు బస్సు వెళ్లేదని, ఇప్పుడు వెళ్లడం లేదని, వెంటనే ప్రజల రవాణా సౌకర్యార్థం బస్సును నడిపించాలని, పెన్షన్ల సమస్యలు తీర్చాలని మాట్లాడారు. తంగళపల్లి ఎంపిటిసి కోడి అంతయ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సమయాలలో రైతులు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే ఆ సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సారంపల్లి సర్పంచ్ కొయ్యడ రమేష్ మాట్లాడుతూ పెన్షన్ల దరఖాస్తు విషయంలో సర్పంచులు, ప్రజలతోటి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పంచాయతీ కార్యదర్శుల ద్వారా పెన్షన్ల దరఖాస్తులు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపిడివోకు తెలిపారు. కొద్దిసేపు టిఆర్ఎస్ సర్పంచులు, బిజెపి ఎంపీటీసీల మధ్య అభివృద్ధికి సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులపై చర్చ వాడీవేడీగా కొనసాగింది. తర్వాత వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, వారివారి శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులపై సభలో సర్పంచులకు, ఎంపిటిసిలకు చదివి వినిపించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధుల తోటి, మండలాన్ని జిల్లాల్లో అగ్రగామిగా అభివృద్ధి చేసి చూపించాలని, సర్పంచులకు ఎంపిటిసిలకు సూచించారు. బస్సు సౌకర్యం లేని గ్రామాలకు వెంటనే బస్సులు నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని సిరిసిల్ల ఆర్టీసీ డిపో కంట్రోలర్ రామ్‌రెడ్డికి సూచించారు. అర్హులైన కొందరికి పెన్షన్లు మంజూరు కాలేని విషం వాస్తవమేనని, త్వరలోనే వారికి కొత్త పెన్షన్లు మంజూరు అయ్యేలా కృషిచేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. మూడు నెలలకు ఒకసారి జరిగే మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి, మండలానికి సంబంధించిన సంబంధిత అధికారులు రాకపోవడం సరైన పద్దతి కాదనా న్నరు. తర్వాత జరిగే మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు రానట్లయితే, నిబంధనల ప్రకారం వారికి మెమోలు జారీ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. సర్వసభ్య సమావేశానికి కొన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు రాలేరని, తర్వాత జరిగే సమావేశంలో ఇటువంటిది పునరావృతం కాకూడదని సూచించారు. కేంద్రంలో గానీ రాష్ట్రంలో గానీ ఏ పార్టీ అధికారంలో ఉన్నా, ప్రజల కరకు పనిచేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లచ్చాలు, సూపరింటెంట్ విజయేందర్‌రెడ్డి, మండల పరిషత్ సిబ్బంది నాగరాజు, ఫయాజ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వలకొండ వేణుగోపాలరావు, మండలానికి సంబంధించిన పలుశాఖల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు





- బాలికల యొక్క హక్కులను కాపాడాల్సిన భాద్యత అందరిపైన ఉంది
- జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను అనర్ధాలను నివారించే వారి యొక్క హక్కులను కాపాడి లింగ వివక్షను రూపుమాపడానికి ప్రతి సంవత్సరం ఈ రోజున అంతర్జాతీయ బాలికల దినోత్సవం జరుపుకుంటామని బాలికల యొక్క హక్కులను కాపాడాల్సిన భాధ్యత అందరిపైన ఉన్నదని జిల్లా కలెక్టర్ జి.రవి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అథితిగా హాజరై జగిత్యాల జిల్లాలో మిగితా జిల్లాలతో పోల్చుకుంటే బాలికల నిష్పత్తి మెరుగ్గానే ఉన్నదని అయినప్పటికి కూడా పిల్లల యొక్క హక్కులను వారు పూర్తి స్థాయిలో అనుభవించలేకపోతున్నారని వారి యొక్క హక్కులను రక్షణ కాపాడవలసిన భాధ్యత అందరిపైన ఉన్నదని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఆడపిల్లల మొక్క భవిష్యత్తును మాటల్లో కాకుండా నిరంతరం అవగాహన చైతన్య వారికి మానసిక శారీరక వికాసం పెంపొందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయ్యాలని లింగ సమానత్వాన్ని అమలు చేసినప్పుడే ఆడపిల్లల భవిష్యత్తు బాగుపడుతుందని పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత,అరుణశ్రీ,జిల్లా సంక్షేమ అధికారి నరేష్,జిల్లా బాలల పరిరక్షణ అధికారి హరీష్,ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక నిల్వలపై ఆకస్మిక దాడి చేసిన అధికారులు





**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త:** కాల్వశ్రీరాంపూర్ మండలం మొట్లపల్లి, కిష్టంపేట, మీర్జంపేట గ్రామాలలో అక్రమంగా నిలువచేసిన ఇసుక డంపులపై మైనింగ్ ఏడి సాయినాథ్ తహసీల్దార్ అనుపమ వారి సిబ్బందితో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గ్రామంలో వివిధ ప్రాంతాల్లో ఆక్రమంగా నిల్వచేసిన ఇసుక కుప్పలను సీజ్ చేశారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణకు ప్రజావాణి ద్వారా గ్రామస్థులు ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని ఫిర్యాదు చేయగా మంగళవారం మైనింగ్ అధికారులు రెవెన్యూ అధికారులు ఈ దాడులు నిర్వహించారు. సీజ్ చేసిన ఇసుక కుప్పలను పంచనామ తరువాత టిఎస్ఎండిఎస్ కి తరలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనుపమ ఢిప్యూటీ తహసీల్దార్ సాయి కృష్ణ మైనింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.

# ప్రతి గ్రామాల్లో శుభ్రత పాటించాలి

- పల్లె ప్రగతి పనులు నిరంతరం కొనసాగించాలి
- అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి - జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** నిరంతర ప్రక్రియ పల్లెప్రగతి పనుల నిర్వహణ కొనసాగించాలని జై చిరంజీవ చైర్మన్ ఆదేశించారు.మంగళవారం రోజున జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ అధ్యక్షతన జిల్లా లోని సమస్త మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించబడినది.ఇట్టి సమీక్షా సమావేశంలో సిఈఓ రామానుజాచార్యులు,సమస్త మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.ఇట్టి సమీక్షా సమావేశంఓ సిఈఓ రామానుజచార్యులు మాట్లాడుతూ జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్య పరిధిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనిచేయాలని ఆదేశించారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్,తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాకరంగా చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమంను నిరంతర ప్రక్రియగా జిల్లాలోని అన్ని గ్రామాల్లో పారిశుద్యం కార్యక్రమం సక్రమంగా అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలోని అన్ని గ్రామాల్లో పరిశుభ్రత సోక్‌పిట్స్ ఏర్పాటు అతి ముఖ్యమైనదిగా భావించి ఇట్టి ప్రక్రియను ఉద్యమ స్ఫూర్తితో ప్రజాప్రతినిధుల అధికారుల భాగస్వామ్యంతో నిర్ణిత కాలవ్యవధితో పెద్దఎత్తున చేపట్టుటకు చర్యలు తీసుకురావాలని ఆదేశించారు.జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఫాగింగ్,బ్లీచింగ్ పౌడర్,చల్లె విధంగా,వాటర్ ట్యాంకులను శుభ్రపరుచుటలో ప్రత్యేక దృష్టి వహించి విషజ్వరాలు,అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రజలను అవగాహన పరిచి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఇంటిటా ప్లాంటినేషన్,ఎవెన్యూ ప్లాంటేషన్,బ్లాక్ ఫ్లాంటేషన్,మల్టీ లేయర్ ప్లాంటేషన్ నందు పూర్తి స్థాయిలో ప్లాంటేషన్ ద్వారా చేపట్టిన మొక్కలను సంరక్షించాలని ఆదేశించారు.పల్లెప్రగతి కార్యక్రమంలో నిర్ణయించిన విధంగా రోడ్డుకు ప్రక్కన గల బావులనుండి రక్షణ కల్పించుటకు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయుటకు,గోడ నిర్మాణం చేపట్టుటకు ఆదేవిదంగా గ్రామాల్లో శిథిలావస్థలో నున్న ఇల్లులను కూల్చివేయుటకు సంబంధిత ప్రజాప్రతినిధుల భాగస్వాములతో తగు చర్యలు గైకొనాలని ఆదేశించారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్దేశమునకు అనుగుణంగా పనిచేసి మౌలిక వసతుల కల్పనలో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచేవిధంగా కృషిచేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు సూచించారు.జిల్లా ప్రజా పరిషత్ ద్వారా మంజూరీ చేయబడుచున్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి అగునట్లు,సంక్షేమ పథకాలను అర్హత గల వారికి అందేటట్లు చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు ఆదేశించారు.జగిత్యాల జిల్లాలో అర్హులైన వారికి ఆసరా పించన్లు మంజూరు కొరకు గ్రామస్థాయిలో విచారణ జరిపి నిశితంగా పరిశీలించి నివేధికను ప్రభుత్వం పంపుటకు చర్యలు గైకొనాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారులను ఆదేశించారు.

# బీటీ రోడ్లకు మరమ్మతులు

- 15రోజుల్లో పూర్తి చేయాలి - రోడ్ల మీద నీరు నిల్వకుండ చర్యలు చేపట్టాలి
- మంత్రి గంగుల కమలాకర్





**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణంలో వర్షానికి ధ్వంసమైన బీటీ రోడ్డు నిర్మాణ పనులను 2కోట్ల 30 లక్షలతో పునరుద్ధరిస్తున్నట్లు బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. మంగళవారం రోజున కమాన్ చౌరస్తాలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావుతో కలిసి మంత్రి గంగుల కమలాకర్ వర్షాలకు ధ్వంసమైన బీటీ రోడ్డు మరామ్మతు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగర ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్యిదిద్దడమే ధ్యేయమని అన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా నగరంలో ప్రధాన రహదారులతో బాటు అంతర్గత రహదారులను నిర్మిస్తున్నామని తెలిపారు. భారీ వర్షాలతో కొన్ని చోట్ల రహదారులు గుంతలుచ కొన్ని చోట్ల ధ్వంసం కావడంతో ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడంతో నిధులు కెటాయించడం జరిగిందని వెల్లడించారు. 2కోట్ల 30లక్షలతో నగంలో 14.5 కిలోమీటర్ల ప్రధాన రహదారులలో ధ్వంసమైన రోడ్లన్నీ మరామ్మత్తులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. మరామ్మత్తు పనులన్ని 15రోజుల్లో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మరామ్మత్తులన్నీ పూర్తి అయితే మరో 2సంవత్సారల వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందన్నారు. నగర అభివృద్ధికి ప్రజలు సహకరించాలని నూతనంగా నిర్మించిన రోడ్లను ధ్వంసం కాకుండా చూడాలని అన్నారు. బీటీ రోడ్ల మీద నీరు నిల్వకుండా మున్సిపల్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు. రోడ్ల మీద నీరు నిలిస్తే ఎటువంటి బీటీ రోడ్ అయినా ధ్వంసం అవుతుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమీషనర్ సేవా ఇస్లావత్, మున్సిపల్ ఈఈ నాగ మల్లేశ్వర్ రావు, ఆర్అండ్‌బీ ఈఈ సాంబశివరావు, డీఈ రవీందర్, ఏఈ లక్ష్మణ్ రావు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించుకుంటున్న బ్యూటీషియన్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని లక్ష్మినగర్‌లోని న్యూ అలంకృత బ్యూటీ పార్లర్ బ్యూటీషియన్ బూర్ల లలిత కొత్త రికార్డును సృష్టించారు. 16 గంటల్లో నిర్విరామంగా 620 మంది మహిళలకు ఉచితంగా ఐ బ్రోస్ త్రెడ్డింగ్ చేసి వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును కైవంస చేసుకున్నారు. గోదావరిఖని మార్కండేయకాలనీలోని ఓ పంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన అభినందన సభకు ఎమ్మెల్యే చందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సౌత్ ఇండియా కో ఆర్డినేటర్ డాక్టర్ రంగ జ్యోతి, రామగుండం ఎ మ్మెల్యే కోరుకంటి చందర్ చేతుల మీదుగా న్యూ అలంకృత బ్యూటీపార్లర్ బ్యూటీషియన్ బూర్ల లలితకు ప్రశంస పత్రం, మెడల్‌ను అందజేశారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, భూపాలపల్లి జడ్పి చైర్ పర్సన్ జక్కు శ్రీ వర్షిని, కార్పొరేటర్లు బాలరాజ్‌కుమార్, కల్వచర్ల క్రిష్ణవేణి, జనగామ కవిత సరోజిని, స్వరూప, శిరీష, పలు పక్షాల బాధ్యులు దయానంద్ గాంధీ, అడ్డాల రామస్వామి, పాపయ్య, ముద్దసాని సంధ్యారెడ్డి, చింతిరెడ్డి సంతోషారెడ్డి, అశోక్ తదితరులున్నారు.

# వీఆర్ఏల సమ్మెతో స్తంభించిన రెవెన్యూ సేవలు

**-79 రోజులుగా కొనసాగుతున్న ఆందోళనలు**

**- ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదని విమర్శలు**

**- అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ హామీ ఏమైంది...?**

**వేములవాడరూరల్, ప్రభాతవార్త :** తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికై గత 79 రోజులుగా వీఆర్వోలు ఏకధాటిగా చేస్తున్న నిరసన కార్యక్రమంతో రెవెన్యూ సేవలు స్తంభించాయి....అలుపెరుగని పోరాటం చేస్తున్నా వీఆర్ఏల ఆవేదన అరణ్యరోదనగానే మిగిలిపోయింది. వారి ఆందోళనలు పట్టించుకునే నాథుడే కరువయ్యాడు...సమస్యల పరిష్కారానికై పోరాటం చేస్తున్న వీఆర్ఏలు పడుతున్న మానసిక వేదనపై వార్త ప్రత్యేక కథనం.. పేరుకు చిన్న ఉద్యోగులైన వీఆర్ఏల సేవలు మాత్రం రెవెన్యూశాఖలో అమోఘమని ఉన్నతాధికారులే చెబుతున్నారు. ఇప్పుడు వీఆర్ఏల ఆందోళనతో రెవెన్యూ వ్యవస్థ స్తంభించే స్థాయికి పరిస్థితి వచ్చిందంటే విధుల్లో వీరి పాత్ర ఎంత కీలకమో అర్థం చేసుకోవచ్చు.. ప్రతినిత్యం కుప్పలుతెప్పలుగా వచ్చిపడే దరఖాస్తులతో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి జరిగే ప్రతి వ్యవహారంలో కీలకపాత్ర వీరిదే.. తహశీల్దార్ నుండి కలెక్టర్ దాకా గ్రామాల్లో ఏ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నా గ్రామాలను సందర్శించాలనుకున్నా వీఆర్ఏలు కీలకం.. తహశీల్దార్ కార్యాలయంలో ఇప్పటికే చాలా పనులు పెండింగ్‌లో ఉండగా ప్రస్తుతం వీఆర్ఏలు చేస్తున్న నిరవదిక సమ్మె వలన ఏ పని ముందుకు సాగకపోవడంతో అధికారులకు సైతం ఏం చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది. అత్యవసరంగా పనులు చేయించుకోవాలి అనుకున్న ప్రజలకు ఏం చేయాలో తెలియక సతమతం అవుతూ అనేక ఇబ్బందులు పడుతున్నారు. వీఆర్వో వ్యవస్థను సెప్టెంబర్ 8, 2020 నాడు పూర్తిగా రద్దుచేసి దాదాపు 5 వేలకు పైగా వీఆర్వోలను పక్కన పెట్టారు. వాళ్ళకి ప్రత్యామ్నాయంగా వీఆర్ఏ వ్యవస్థను కొనసాగించి వారికి సెప్టెంబర్ 9, 2020న నిండు అసెంబ్లీలో వారికి తగిన వేతనం పే స్కేల్ ద్వారా ఇచ్చి, విరమణ వయస్సు సడలింపు చేసి కారుణ్య నియామకాలు నిర్వహించి, వారికి ప్రమోషన్లు సైతం ఇస్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారు. కానీ ఇప్పటికీ ఆ హామీ నెరవేరలేదు. వీఆర్ఏలు సమ్మె మొదలుపెట్టి నేటితో 79వ రోజుకు చేరుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, పదివేల రూపాయల జీతంతో బ్రతకలేకపోతున్నామని అనునిత్యం పెరుగుతున్న నిత్యావసర ధరలతో పోరాడలేకపోతున్నామని, చాలాసార్లు రాష్ట్ర ప్రభుత్వానికి వినిపించే ప్రయత్నం చేసినా అది విఫలం అయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప ్పటి నుండి ప్రభుత్వ ఉద్యోగాలతో సహా కాంట్రాక్టు కార్మికులకు సింగరేణి కార్మికులకు ఎంతో ఊరట లభించింది. వారసత్వ ఉద్యోగాలతో పాటు వయసు సడలింపు జీతాల పెంపు లాంటి ఎన్నో వాటిని చేసిన తెలంగాణ ప్రభుత్వం మరి ఈ చిన్న ఉద్యోగుల పట్ల ఎటువంటి శుభవార్త చెబుతుంతో వేచి చూడాలి మరి.



# ఏరియా ఆసుపత్రిలో సుఖ కాన్పుపై అవగాహన సదస్సు



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ ఏరియా ఆసుపత్రిలో నార్మల్ డెలివరీ అవగాహన సదస్సు నిర్వహించారు. మెడికల్ సూపరిండెంట్ మాట్లాడుతూ మొదటి కాన్పు మహిళలకు నార్మల్ డెలివరీ వల్ల జరిగే లాభాలు మరియు ప్రయోజనాలు తెలియజేశారు. ప్రతిఒక్కరూ ఏరియా ఆసుపత్రిలో సేవలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అలాగే ఏరియా ఆసుపత్రిలో మొదటి మరియు రెండవ కాన్పులో నార్మల్ డెలివరీ అయి ఆడబిడ్డలు జన్మిస్తే ఉయ్యాల అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ ఆర్.మహేష్‌రావు, డాక్టర్ సంతోష్ కుమార్‌చారి, డాక్టర్ దీప్తి, డాక్టర్ అనిత, హెడ్ నర్ ్స స్టెల్లా, భాగ్య మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం

**- హాజరైన వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థి విభాగం అధిపతి డాక్టర్ సత్యనారాయణ**

**తంగళపల్లి, ప్రభాతవార్త :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో భాగమైన వ్యవసాయ కళాశాల, సిరిసిల్లలో బీఎస్సీ(అగ్రికల్చర్) చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జాతీయ సేవా కార్యక్రమంలో భాగంగా(ఎన్‌ఎస్‌ఎస్) ప్రత్యేక శిబిరాన్ని కస్బేకట్కూర్ రైతు వేదికలో ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రత్యేక శిబిరానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థి విభాగం అధిపతి(డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్) డా.జె.సత్యనారాయణ హాజరై జాతీయ సేవా కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమానికి కస్బేకట్కూర్, రాళ్లపేట, వేణుగోపాల్‌పూర్ సర్పంచులు వేణుగోపాలరావు, పర్శరాములు, బాలయ్య, వైస్‌ఎంపీపీ జంగిటి అంజయ్యలు హాజరై తమ ఊర్లలో నిర్వహించడం ఆనందంగా ఉందని, దీని ద్వారా తమ గ్రామ ప్రజలు, రైతులకు వివిధ అంశాల మీద అవగాహన కల్పిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం జాతీయ సేవా పథకం ప్రతిజ్ఞ చేసి, రైతులకు పెరటి తోటల పెంపకానికి కావలసిన విత్తనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల, సిరిసిల్ల ఇంచార్జి అసోసియేట్ డీన్ జిపి సునందిని, ప్రొఫెసర్ డా.కనకదుర్గ, సహాయ ఆచార్యులు డాక్టర్ రాజేష్, డాక్టర్ సతీష్, డాక్టర్ సంపత్, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు డాక్టర్ రాజేందర్, డాక్టర్ మాధవి, గ్రామ వ్యవసాయ విస్తరణాధికారి చంద్రప్రకాష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాచీన కళలకు జీవం పోస్తున్న రంగస్థల కళాకారులు





**చిగురుమామిడి, ప్రభాతవార్త :** మరుగున పడుతున్న ప్రాచీన కళలకు జీవం పోస్తు, కళా రంగానికే వన్నె తెస్తున్నారు చిగురుమామిడి మండల రంగస్థల కళాకారులు. గ్రామీణ ప్రాంతాల్లో నాటకాల రూపంలో కళాప్రదర్శనలు ఇస్తూ ప్రజల మన్ననలు పొందుతూ వివిధ స్థాయిల్లో అవార్డులు పొందుతున్నారు. ఇటీవల వరంగల్‌లోని పోతన విజ్ఞాన పీఠంలో విస్డం చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి బంగారు బతుకమ్మ 2022 అవార్డుతో బాటు కళా సామ్రాట్ బిరుదు సత్కారం పొందినట్లు రంగస్థల కళాకారుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్‌కుమార్ తెలిపారు. కళామ తల్లికి చేసిన సేవల గుర్తింపుకు గాను సినీ హీరో రాజ్‌కాంత్, హీరోయిన్ గీతషా, చారిటబుల్ ట్రస్ట్ ముఖ్య బాధ్యులు హనుమాండ్ల నాగరాజు, రఘువీర్, పద్మావతి, పాములపర్తి రామారావు గార్ల చేతుల మీదుగా మండల కళాకారులు శ్రీరామోజు రాజ్‌కుమార్, చందబోని పర్శరాములు, రాధారపు సంపత్, మల్లం బాలయ్య, నిలిగొండ కిషన్, సొన్నాయిల భరత్, మొగిలి బొందయ్య, గందె రాములు, బింగి లక్ష్మినారాయణ, మల్లం శ్రీనివాస్, కుతాడి కొమురయ్యలకు ఈ పురస్కారం పొందినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా కళాసమాఖ్య అధ్యక్షుడు రాజ్‌కుమార్ మాట్లాడుతూ భవిష్యత్‌లో ఇలాంటి మరెన్నో అవార్డులు తేవటానికి కృషి చేస్తామని తెలిపారు. తన తోటి కళాకారులను అభినందించారు. బతుకమ్మ అవార్డు, కళా సామ్రాట్ బిరుదులను పొందిన కళాకారులను మండల ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందించి, హర్షం వ్యక్తం చేశారు.

**ప్రాచీన కళలను కాపాడుకోవాలని నిరంతర తాపత్రయం :** అంతరించి పోతున్న ప్రాచీన కళలను కాపాడాలనే ఉద్దేశ్యంతో ఖర్చులను భరిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో కళా ప్రదర్శనలు ఇస్తున్నామని, జాతీయస్థాయిలో సైతం తమ బృంద సభ్యులతో కళాప్రదన్శనలు ఇస్తూ, అవార్డులు బిరుదులు పొందుతున్నామంటున్నారు. భవిష్యత్‌లో మరిన్ని కళాప్రదర్శనలు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నామని అధ్యక్షుడు రాజ్‌కుమార్ అంటున్నారు.

# పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**- పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్**

**ముత్తారం, ప్రభాతవార్త:** పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అమ్మవారిని వేడుకున్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌కు గ్రామస్థులు ముందుగా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పుట్ట మధూకర్‌కు తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన కమిటీ సభ్యులు పుట్ట మధూకర్‌ను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్, సర్పంచ్‌లు నెత్తెట్ల మహేందర్, వేల్పూరి సంపత్ రావు, మేడగోని సతీష్, ఉప సర్పంచ్ సతీష్, నాయకులు పెయ్యల కుమార్, చల్ల సమ్మయ్య, నాంసాని సమ్మయ్య, ముదిరాజ్ పెద్దలు తదితరులున్నారు.



# సిఇఆర్ క్లబ్‌లో రీజనల్ కల్చరల్ మీట్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 సిఇఆర్ క్లబ్‌లో డబ్ల్యూపిఎస్ అండ్ జిఎ వారి ఆధ్వర్యంలో ఆర్జీ 1, 2 రీజనల్ కల్చరల్ మీటింగ్ మంగళవారం జరిగింది. ముఖ్య అతిథిగా టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సమావేశంలో సీనియర్ పీవో వేణుగోపాల్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ రమేష్, బెక్కం రవీందర్, రవీందర్ రెడ్డి, సురేష్, ఎస్ఆర్‌సి రెడ్డి, హమీద్, రమణయ్య, పి.సతీష్, యు.నరేష్, వేణు మాదవ్, శస్వంత్, యూనియన్ నాయకులున్నారు.



# జర్నలిస్ట్ రైల్వే పాసులకు వంద శాతం రాయితీ కల్పించాలి

**- నిజామాబాద్ ఎంపీ అర్వింద్‌కు జగిత్యాల ప్రెస్‌క్లబ్ పక్షాన వినతి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జర్నలిస్టులకు ప్రభుత్వం జారిచేసిన రైల్వే పాసులకు 100 శాతం రాయితీ కల్పించాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్‌ను జగిత్యాల ప్రెస్‌క్లబ్ 2021 పక్షాన ప్రతినిధులు కోరారు.మంగళవారం జగిత్యాలకు విచ్చేసిన ఎంపీ అర్వింద్‌కు జగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో పాత్రికేయులు ఈ విషయమై వినతిపత్రం అందజేశారు.ప్రస్తుతం రైల్వే పాసులో 50 శాతం రాయితీ ఉందని దీన్ని వంద శాతం పెంచడంతో పాటుఏ జర్నలిస్ట్ భార్యకు కూడా ఈ రాయితీని వర్తింపజేయాలన్నారు.జర్నలిస్టులు ఇచ్చిన పాసులో భార్యకు ఏడాదికి రెండు సార్లు రైల్వే ప్రయాణం చేసే వీలు ప్రస్తుతం అమలులో ఉండగా జర్నలిస్ట్ తోపాటు భార్యకు కూడా సంవత్సరం పొడుగునా పరిమితి లేకుండా ప్రయాణించే వీలు కల్పించాలని,ఈ విషయాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కిషన్‌రెడ్డి ఎంపీ అర్వింద్‌ను కోరారు.కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు ద్యావర సంజీవరాజు, జైపాల్, రేణికుంట శ్రీనివాస్,గుండేటి రాజు,ఆముద లింగారెడ్డి, మాకు రాజలింగం, గుర్రం చంద్రశేఖర్, సీపతి శ్రీనివాస్, ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుంకె

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో కొలువై ఉన్న వెంకటేశ్వర స్వామిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. మంగళవారం తెల్లవారుజమున శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండి పంటలు సకాలంలో పండాలని వేడుకున్నారు. ఈ దర్శనంలో ఎమ్మెల్యే సతీమణి సుంకే దీవేన, కూతురు అల్లుడు జాహ్నావి సుదీప్ దంపతులు కుమారులు దీక్షిత్, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్ కాంట్రాక్టును రద్దు చేయాలి

చొప్పదండి ప్రబాతవార్త:



చొప్పదండి పట్టణంలో సెంట్రల్ లైటింగ్ కాంట్రాక్టు పనులు దక్కించుకున్న వారి కాంట్రాక్టును రద్దు చేయాలని కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ అద్యక్షులు ఇప్పశ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎలాంటి అనుభవం లేని వారికి కాంట్రాక్టు పనులు అప్పగిస్తే నాణ్యత లోపం ఏర్పడుతుందని అన్నారు. అధికారులు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే మళ్లీ టెండర్లకు పిలువాలని డిమాండ్ చేశారు.

## వర్షాల భయంతో వరిధాన్యం దళారుల పాలు

ముస్తాబాద్, ప్రభాతవార్త :



మండలంలోని రైతులు వాతావరణంలో వచ్చిన మార్పుతో అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరిపంట కోసిన రైతులు ధాన్యాన్ని తక్కువ ధరకు దళారులకు అమ్ము కుంటు న్నారు. పంట చేతికి రావడం మొదలు కాగానే ఆరంభంలోనే అన్నదాతకు వర్షం రూపంలో కష్టాలు మొదలయ్యాయి. ఈ కష్టాలను ఆసరా చేసుకున్న దళారులకు రైతులు తక్కువ ధరకే ధాన్యాన్ని అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని తరుగు పేరుతో నష్టపోతున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు చేతికి వస్తున్న తరుణంలో రైతులకు మద్దతు ధరతో పాటు అవగాహన కల్పిస్తూ భరోసా ఇవ్వాలని, ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేసే వరకు రైతులు పంటను గోదాముల్లో నిల్వ ఉంచుకునేలా ఏర్పాటు చేయాలని దళారులకు అమ్ముకుని రైతులు నష్టపోకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని మండల అన్నదాతలు పలువురు కోరుతున్నారు.

## ధర్మపురిలో ఎల్ఐసి ఏజెంట్ల ధర్నా

ధర్మపురి, ప్రభాతవార్త :

పాలసీదారులతో పాటు ఏజెంట్ల సమస్యల్ని పరిష్కరించాలంటూ ధర్మపురి ఎల్ఐసి సాటిలైట్ కార్యాలయంలో మంగళవారం ఎల్ఐసి ఏజెంట్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఏజెంట్లు మాట్లాడుతూ పాలసీదారులకు పాలసీలపై ఇచ్చే బోనస్ పెంచాలని, పాలసీ ప్రీమియంపై జీఎస్టీ రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఐదు సంవత్సరాలు పైబడి ల్యాప్స్ అయిన పాలసీలను పునరుద్ధరించుకునే అవకాశం కల్పించాలని, పాలసీ బాండ్లు పోస్టల్ ద్వారా కాకుండా పాత పద్ధతిన ఏజెంట్ల ద్వారానే పంపిణీ చేయించాలని డిమాండ్ చేశారు. అలాగే ఏజెంట్స్ అందరికీ గ్రూప్ ఇన్సూరెన్స్, మెడికల్ వర్తింపజేయాలన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఎలాంటి లావాదేవీలు జరపకుండా అభ్యంతరం తెలిపారు. శుక్రవారం వరకు ధర్నా కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లియాఫీ నాయకులు బరతపు గుండయ్య, ఒడ్డెటి భూమన్న, వేముల భాస్కర్, ఏజెంట్లు పాల్గొన్నారు.

## సాహస వీరులకు సన్మానం

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని బతికపెల్లి గ్రామానికి చెందిన యువతి సోమవారం ఆకాస్మత్తుగా నర్సింహునిపేట దగ్గర ఎసారెస్పీ కెనాల్‌లో పడగా అక్కడ ఉన్న నునుగొప్పుల శ్రీధర్( నామాపూర్), ఎగోలపు మల్లేష్, నేరేళ్ల వీరయ్య, దాసరి గంగయ్య (గోపాల్‌రావు పేట), ఆరెల్ల కొండయ్య ( నర్సింహునిపేట) వారు గమనించి కాలువలో దూకి ప్రాణాలను లెక్క చేయకుండా సాహసం చేసి కాపాడారు. సాహసవీరులకు నర్సింహునిపేటలో మంగళవారం నామాపూర్ సర్పంచ్ ఇనుగండ్ల కరుణాకర్ రెడ్డి, నర్సింహునిపేట సర్పంచ్ నెరువట్ల బాబుస్వామి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి కనుకయ్య, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో పిల్లల ఎదుగుదల

### - ఎంపిపి చిలుక రవీందర్

చొప్పదండి ప్రబాతవార్త:



పిల్లలు పౌష్టికాహారం తీసుకుంటేనే వారిలో ఎదుగుదల ఉంటుందని ఎంపిపి చిలుక రవీందర్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని రుక్మాపూర్‌లో అంగన్‌వాడి కేంద్రాన్ని పర్యవేక్షించి మాట్లాడారు. ప్రతి మంగళ వారం నిర్వహించే విద్యార్థుల వయస్సుకు తగ్గ ఎత్తు బరువులను సమీక్షించారు. పోషకలోపంతో వయస్సుకు బరువు లేకుండా ఉన్న నలుగురు పిల్లలను గుర్తించారు. పౌష్టికాహారాన్ని తీసుకోవాలని పిల్లలు గర్భిణీ స్త్రీలు అంగన్‌వాడి సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చిలుక లింగయ్య అంగన్‌వాడి సూపర్‌వైజర్ విజయ, అంగన్‌వాడి ఉపాధ్యాయులు శ్యామల, డీలర్ వనిత, దాసరి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాన్ని సందర్శించిన ఆంధ్రప్రదేశ్ సిఇఒల బృందం

చొప్పదండి ప్రబాతవార్త:



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను బహుళార్థక సేవా కేంద్రాలుగా మార్చడం కోసం ఎపిసిఒబి సిటిఐ వారు ఏర్పరిచిన శిక్షణలో భాగంగా అరికెల్ల సూర్యనారాయణ, ఫ్యాకల్టి సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ సంఘాల సిఇఒల బృందం చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పిడిసి రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ ఫ్యాక్స్ కంప్యూటరీకరణ నాబార్డు, టిసిసిబి బ్యాంకు ఇస్తున్న రుణాలు తదితర అంశాలపై వివరించారు. సహకార సంఘం ముఖ్య కార్యనిర్వాహక అధికారి కల్లెం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ సంఘం అభివృద్ధి రైతులకు ఇస్తున్న రుణాలు ఎరువులు ఫెస్టిసైడ్స్ పెట్రోల్‌పంప్ గోదాములు, తదితర వాటి నిర్వహణ లావాదేవీలను వివరించారు. సింగిల్ విండి చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి మాట్లాడుతూ రైతులకు కావల్సిన అన్ని అవసరాలను తీరుస్తున్నామని స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలను సకాలంలో అందజేస్తున్నామని తెలిపారు. రుణం పొందిన ప్రతి రైతుకు సంఘం ద్వారా నాలుగు లక్షల ప్రమాదబీమ కల్పిస్తున్నామని ప్రతి గ్రామంలో గోదాం నిర్మించి ఎరువులను సరఫరా చేస్తున్నామని అన్నారు. ఎరువుల కొనుగోలుకు అదనంగా ఒక ఎకరాకు పదిహేనువేల రుణ సదుపాయాన్ని కల్పించామని సూచించారు. గ్రామాలలో వడ్లు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. సంఘ సభ్యులు మరణిస్తే దహన సంస్కార ఖర్చులకు పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నామని తెలిపారు. నిరుపేద విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదువేల నగదును 20 మందికి అందజేస్తున్నాట్లు తెలిపారు. ఈ సమావేశంలో పాలక వర్గ సభ్యులు గుర్రం ఆనందరెడ్డి, కొమురయ్య, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల వలయంలో సింగరేణి క్రీడామైదానం

రామగిరి,అక్టోబర్11,ప్రభాతవార్త



రామగిరి మండలంలోని సెంటినరీకాలనీలో గల రాణీరుద్రమ దేవి క్రీడామైదానం సమస్యల వలయంలో కురుకుపోతుంది. వివారల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సెంటీనరీకానీలో గల (సింగరేణి సంస్థ ఆర్జీ3) రాణీరుద్రమ దేవి క్రీడామైదానం రోజురోజుకు అనేక సమస్యల వలయంలో కురుకుపోతుంది. క్రీడా మూదానంలో వాకింగ్ ట్రాక్ గుతంలు, అలాగే ప్రధాన గేట్ నుంచి లోనికి వెళ్ళే దారి వద్ద నిత్యం బురదమైయం, మైదానంలో ఉన్న వాష్‌రూంల్లో పరిశుభ్రత కరువు, అనేక సమస్యలు ఉత్పన్నంతో నిత్యం వాకింగ్‌కు, వ్యయాయమంకు వచ్చే వారు, పలువురు క్రీడాకారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గతంలోనే పలు కథనాలను ప్రచురించినప్పటికీ సింగరేణి అధికారులు చలనం లేదు. అదే విధంగా గెలిచిన సంఘం నాయకులు కార్మికులకు క్రీడా మైదానంలో కల్పించాల్సి కనీస వసతులు కల్పిచడంలో విఫలమైయ్యారు. దీంతో పలువురు సోషల్ మీడియా వేధికగా సింగరేణి సంస్థలోని అధికారుల నిర్లక్ష్యంను ప్రశ్నింస్తున్నారు. నిత్యం కార్మికులు గనుల్లో పని చేసి వస్తుంటే వారు సేద తీరడంకు వస్తునంటారు క్రీడామైదానంకు, అలాంటి ఈ క్రీడామైదానంలో కనీస వసతులు కల్పించడానికి ఉంటున్న పలువురు అధికారులు నిత్యం ఎసి రూముల్లో కుర్చోంటూ ఉండటం తప్పా చేసేది ఏమిలేదని పలువురు కార్మికులు, కార్మిక సంఘాల నాయకుల్లోంచి విమర్శలు గుపుమంటున్నాయి. మరీ ఇప్పట్టికైనా కార్మికుల సౌకర్యార్థం క్రీడామైదానంలో కార్మికులకు కల్పించాల్సిన కనీస అవసారాను కల్పింస్తారో.? లేకా షారామాములుగా ఫ్యాన్‌ల క్రింద కుర్చోని నిర్లక్ష్యంతో ఉంటారో చూడాలి.

## ప్రాంతీయ స్థాయి పుట్‌బాల్ పోటీలను ప్రారంభించిన ఎస్ఓటూ జీయం

రామగిరి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

ఆర్జీ3,ఏపిఎలో ఏరియాల ఆధ్వర్యంలో ప్రాంతీయ స్థాయిలో పుట్‌బాల్ పోటీలను ఆర్జీ3 ఎస్ఓటూ జీయం గుంజపడిగే రఘుపతి ప్రారంభించారు.



వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3,ఏపిఎ ఏరియాలో ఆధ్వరంలో రాణిరుద్రమదేవి క్రీడాప్రాగణంలో నిర్వహించిన ప్రాంతీయ స్థాయి పుట్‌బాల్ పోటీలను మంగళవారం ఆర్జీ3 ఎస్ఓటూ జీయం గుంజపడిగే రఘుపతి ప్రారంభించగా ఆర్జీ3,ఏపిఎ జట్టు భూపాల్‌పల్లి జట్టు పోటీ పడగా ఆర్జీ3,ఏపిఎ జట్టు 2.0స్కోర్ తేడాతో విజయం సాధించాయి. కాగా ఈ పోటీల్లోని ఉత్తమ క్రీడాకారులను ఎంపిక చేసి 19,20 తేదిల్లో జరిగే కంపెనీ స్థాయిలో పోటీలకు ఎంపిక చేయ్యడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాల గౌరవ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, టీబీజీకేఎస్ ప్రతినిధి వివి గౌడ్, బూస వెంకటేశ్వర్లు, ప్రసాద్, శ్రీనివాస్, గంధం శ్రీనివాస్, కెసిఎన్ ప్రసాద్, తదితరులున్నారు.

## మునుగోడులో కాంగ్రెస్ విజయం తథ్యం

### - పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటస్వామి

వేములవాడ, ప్రభాతవార్త :



మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమని వేములవాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి అన్నారు. వేములవాడ పట్టణంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్ప ఏ పార్టీ కూడా చేయలేదని అందుకు కాంగ్రెస్ పార్టీ పాల్వాయి స్రవంతికి పట్టం కడతారని అన్నారు. వారి తండ్రిగారు పాల్వాయి గోవర్ధన్ ఆ ప్రాంతానికి ఎనలేని సేవ చేశాడని ఆయన చేసిన సేవలు ప్రజల గుండెల్లో చెరగని ముద్రగా నిలిచిపోయిందని అన్నారు. అందుకు పాల్వాయి స్రవంతి విజయాన్ని ఎవరూ ఆపలేరన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కూరగాయల కొమురయ్య, దుర్శెట్టి అరుణ్‌తేజచారి, కనికరపు రాకేష్, నాగుల రాముగౌడ్, ఖమ్మం గణేష్, తంగెళ్ల గణేష్, దాడి మల్లేశం, గంటల ప్రకాష్, పల్లకొండ అమర్, మద్రిపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త



# దశలవారీగా వార్డుల్లో అభివృద్ధి..

## - మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

ఆదిలాబాద్, ప్రభాతవార్త

దశలవారీగా వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతూనే ఉంటాయని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. ఆదిలాబాద్ మున్సిపల్ పరిధిలోని వార్డు మెంబర్ 18 రణదీవ్‌నగర్‌లో సమస్యల పరిష్కారం దిశగా మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ ఉదయాన్నే విస్తృత స్థాయిలో వార్డువాచ్ కార్యక్రమాన్ని చేపట్టి ఇంటింటికీ కాలినడకన తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే కాలనీలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సందర్శించి పలు సూచనలను అధికారులకు తెలియజేశారు. దోమల నియంత్రణ చర్యలపై అధికారులతో కలిసి నీరు నిల్వ ఉన్న నీటి ట్యాంకులతో పాటు ఖాళీ ప్లాట్‌లోని పిచ్చి మొక్కలను తొలగించాలని ఆదేశించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జోగురామన్న ఆదేశానుసారం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలియజేశారు. కాలనీలలో చెత్తాచెదారాన్ని మున్సిపల్ ట్రాక్టర్లను అందిస్తూ స్వచ్ఛతలో భాగస్వాములు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కోవా రవి, మున్సిపల్ కమిషనర్ శైలజ, డి.ఈ తిరుపతి ఎస్సై నరేందర్, కౌన్సిలర్ రాజు, వెంకన్న, స్వాగత్ పాల్గొన్నారు.



సమస్యలను అడిగి తెలుసుకుంటున్న మున్సిపల్ చైర్మన్



నోట్‌బుక్స్‌తో విద్యార్థులు

## నోట్‌బుక్స్, పెన్సిళ్లు అందజేత

ఆదిలాబాద్, ప్రభాతవార్త

మండలంలోని పల్లి(బి) గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఇంటర్ నేషనల్ గర్లచైల్డ్ డే సందర్భంగా తలమడుగు మహారాష్ట్ర బ్యాంక్ బ్రాంచ్ స్పెషల్ అసిస్టెంట్ కాడే స్వామి ఆధ్వర్యంలో 65మంది స్కూల్ విద్యార్థులకు పదివేల రూపాయల విలువగల నోట్ బుక్ పెన్ పెన్సిళ్లను అందజేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి నారాయణ పాల్గొని, విద్యార్థులకు నోటుబక్స్, పెన్ను, పెన్సిల్ అందజేశారు. ఈసందర్భంగా మండల విద్యాధికారి నారాయణ మాట్లాడుతూ మండలంలోని ప్రతి పాఠశాలలో కాడే స్వామి తన సొంత డబ్బులను నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్ రూపంలో విద్యార్థులకు అందజేయడం చలా అభినందనీయమని అన్నారు. అనంతరం పాఠశాల తరపున కాడే స్వామిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పల్లి(బి) పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాత, తలమడుగు పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ నేతుల గంగన్న, పల్లి(బి) ఎస్ఎంసీ చైర్మన్ భూమన్న, సర్పంచ్ లక్ష్మీ మాల్కు, వీడీసీ చైర్మన్ రాజన్న, మాజీ సర్పంచ్ నర్సిములు, విఠల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న చిన్నపిల్లలు

ఖానాపూర్, ప్రభాతవార్త

ఖానాపూర్‌లోని శాంతినగర్‌కు చెందిన సల్ల నర్సయ్య అనే వ్యక్తి తన మొబైల్, పర్సుని మంగళవారం రోజున పోగొట్టుకున్నారు. అంబేద్కర్‌నగర్‌కి చెందిన మేసు శివసాయి, అల్లె కార్తిక్, మేసు శ్రీరామ్ అనే పిల్లలకి ఆ పర్సు దొరకగా వారు నిజాయాతీగా మొబైల్, పర్సును పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. వాటిని ఖానాపూర్ పోలీసువారి ఆధ్వర్యంలో సదరు వ్యక్తికి అప్పగించడం జరిగిందని పోలీసు సిబ్బంది తెలియజేశారు. ఈ సందర్భంగా నిజాయితీ చాటుకున్న చిన్న పిల్లలని ఖానాపూర్ ఎస్సై రజినీకాంత్ అభినందించారు.



చిన్నపిల్లలకు దొరికిన పర్సును సదరు వ్యక్తికి అప్పగిస్తున్న దృశ్యం

## ఆయిల్ ఫామ్ మొక్కల కోసం దరఖాస్తు చేసుకోండి

ముథోల్,ప్రభాతవార్త

ముథోల్ మండలంలోని విట్టోలి గ్రామ క్లస్టర్ పరిధిలోని రైతులు అయిల్‌ఫామ్ మొక్కల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఏఈఓ సిరాజ్ తెలిపారు. రబీ సీజన్‌లో అయిల్ ఫామ్ మొక్కలు నాటేందుకు అవకాశం ఉందని అన్నారు. అయిల్ ఫామ్ పట్ల ఆసక్తి గల రైతుల పట్టాదారు పాస్ బుక్, ఆధర్ కార్డు, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ ఒక ఫోటోతో వ్యవసాయ వర్తరణ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## తిర్యాని ఎస్సై రమేష్ ఔదర్యం

### - మృతుని కుటుంబానికి నిత్యవసర సరుకుల పంపిణి

తిర్యాని,ప్రభాతవార్త



ఒక నిరుపేద కుటంబ పెద్ద ఇటీవల మృతిచెందడంతో మృతుని కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలుసుకున్న తిర్యాని ఎస్సై చుంచు రమేష్ చలించిపోయి అతని కుటుంబ సభ్యులకు నిత్యవసర సరుకులను పంపిణి చేసి తన ఔదర్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా తిర్యాని ఎస్సై చుంచు రమేష్ మాట్లాడుతూ తిర్యాని మండలంలోని గంభీరావుపేట్ గ్రామానికి చెందిన చింతల భీమయ్య ఇటీవల మృతి చెందాడన్నారు. అతనిది నిరుపేద కుటుంబం కావడంతో అతని కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తన దృష్టికి రావడం జరిగిందని దీంతో మంగళవారం ఆసిఫాబాద్ తాజ్‌బాబా సేవా సమితి సహకారంతో భీమయ్య కుటుంబానికి 50కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను పంపిణి చేయడం జరిగిందన్నారు. ఆపదలో ఉన్నవారికి పోలీసులు ఎల్లప్పుడు అండగా ఉంటారని ఎస్సై పేర్కొన్నారు. ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్నా పోలీసులను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ సందర్బంగా భీమయ్య కుటుంబ సభ్యులు మధునక్క, శేఖర్‌లు ఎస్సైకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజ్‌బాబా సేవసమితి అధ్యక్షులు ఉస్మాన్, తదితరులు పాల్గోన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనే లక్ష్యం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా ప్రజలకు విస్తృంగా అవగాహన కల్పిస్తున్నట్లు కిరణ్ ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ కిరణ్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఈలేగాం గ్రామంలో నాన్ వావోన్ క్లాత్ బ్యాగులను పంపిణీ చేశారు. ప్రతీ ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగం వీడనాడి పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలన్నారు. బజారుకు వెళ్లేటప్పుడు ఈ సంచులు తీసుకువెళ్లాలని, ప్లాస్టిక్ బ్యాగులను దూరంగా ఉంచాలని కోరారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మహేష్, సుదర్శన్, విలాస్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన జాదవ్ పవన్‌నాయక్

నేరడిగొండ, ప్రభాతవార్త



హుజురాబాద్ శాసన సభ్యులు ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో నేరడిగొండ మండల కేంద్రానికి చెందిన జాదవ్ పవన్‌నాయక్ చేరారు. ఈటెల రాజేందర్ బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్ ఆర్గనైజేషన్ కోర్డినేటర్ గజ్జులా శ్రీనివాస్‌చారి, ఉదయ్, శ్రీకాంత్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## స్మార్ట్ టీవీ, స్పోర్ట్స్ మెటీరియల్ అందజేత

తలమడుగు, ప్రభాతవార్త

మండలంలోని పల్సి(బి) గ్రామంలో గల ఎంపీపీఎస్ పాఠశాలలో మంగళవారం జనత యూత్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్మార్ట్ టీవీ, స్పోర్ట్స్ మెటీరియల్‌ను యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అందజేశారు. ఈకార్యక్రమంలో జనతా యూత్ అధ్యక్షులు నైతం కృష్ణ, ఓం ప్రకాష్, సుధాకర్, గజానద్, శ్రీరామ్, మహేశ్, అజయ్, లచ్చిరాం, సూర్యభాన్, రాంప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నారాయణబాబా గొప్ప ఆధ్యాత్మిక గురువు

### - బలరాం జాదవ్

ఆదిలాబాద్, ప్రభాతవార్త

మండలంలోని పల్సి గ్రామంలో సంత్‌శ్రీ నారాయణబాబా పుణ్యతిథి పురస్కరించుకొని గ్రామస్తులు బా ఆస్తాన మందిరంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశానికి గ్రామ పెద్ద ఆశ్రమ అధ్యక్షులు జాదవ్ కిషన్, తెలంగాణ రాష్ట్ర అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి జాదవ్ బలరాంను ఆహ్వానించారు. వారి ఆహ్వానం స్వీకరించి నారాయణబాబా పుణ్యతిథికి హాజరైన బలరాం మాట్లాడుతూ నారాయణబాబా ఆధ్యాత్మిక గురువుగా పేరు సంపాదించాడని, చుట్టు పక్కల గ్రామాల్లో ఎందరో మంది శిష్యులలో ఆధ్యాత్మిక భావాలు పెంపొందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎందరో మంది సద్గురువులు పాల్గొన్నారు. ఇంత మంది గురువుల దర్శనం తనకు కలిగినందుకు అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.



నిర్మల్ వార్త






# వీఆర్ఏల ముందస్తు అరెస్టు

**బాసర,ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర వీఆర్ఏల జేఏసి పిలుపు మేరకు సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మహిళా గర్జన కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న వీఆర్ఏలను బాసరలో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన దీక్షలు చేపడుతన్న శిబిరం వద్ద వీఆర్‌లను అరెస్ట చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

**ముథోల్,ప్రభాతవార్త**

వీఆర్ఏలు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్‌లోని ఇందిరా పార్కులో మంగళవారం వీఆర్ఏలు చేపట్టిన మహిళా గర్జన కార్యక్రమానికి హాజరుకాకుండా మండలంలోని వీఆర్ఏలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు మాట్లాడుతూ శాంతియుతంగా చేపట్టబోయే తమ నిరసన కార్యక్రమానికి హాజరుకాకుండా పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. గత కొన్ని రోజుల నుండి నిరసన చేపడుతున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో తమను బాధిస్తుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## శ్రీధర్మశాస్త్ర యూత్ కార్యవర్గం ఎన్నిక

**నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని బంగల్‌పేట్ మహాలక్ష్మి ఆలయం వద్ద మంగళవారం రోజు శ్రీధర్మశాస్త్ర యూత్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పులివేలి మణికంఠ, ప్రధాన కార్యదర్శిగా బాశెట్టి సాయికృష్ణ, కోశాధికారిగా నేల్ల ప్రశాంత్, సభ్యులుగా తూర్పు రమేష్, చింతపండు రమేష్, అనుముల సందీప్, పంతికె రాము, గుర్రం హరీష్, గడ్డింటి ప్రశాంత్, ఎల్.విజయ్, తుల ప్రణయ్‌లు ఎన్నికయ్యారు. అంతకుముందు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు.



నూతనంగా ఎన్నికైన శ్రీధర్మశాస్త్ర యూత్ కార్యవర్గం దృశ్యం

## ఖానాపూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్‌గా వెంకటేష్ నియామకం

**ఖానాపూర్, ప్రభాతవార్త :**



ఖానాపూర్‌ఎమ్మెల్యే రేఖానాయక్ ఆదేశాల మేరకఉ వ్యవసాయ మార్కెట్ కమిటి నూతన డైరెక్టర్‌గా కడెం మండలానికి చెందిన తాటికొండ వెంకటేష్‌ను నియమించారు. ఈ సందర్భంగా ఖానాపూర్ వ్యవసాయ మార్కెట్ శాఖ కార్యాలయంలో మార్కెట్ కమిటి చైర్మెన్ పుప్పాల శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ.. తనకు ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు ఎమ్మెల్యే రేఖానాయక్‌కు, కడెం మండల ప్రజాప్రతినిధులకు, నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేంధర్, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ గొర్రె గంగాధర్, డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ

## బాలికలు విద్యతోపాటు తమ హక్కులను తెలుసుకోవాలి

**- జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త**

అంతర్జాతీయ బాలికల దినోత్సవంను పురస్కరించుకుని జిల్లాలోని కస్తుర్భాగాంధీ గురుకుల విద్యాలయం సోఫీనగర్‌లో జిల్లా మహిళా, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం ప్రాముఖ్యతను, బాల్య వివాహాల వలన కలిగే నష్టాలు, వివక్షతపై అవగాహన కల్పించేందుకు ఈ అంతర్జాతీయ బాలికల దినోత్సవంను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. తమ లక్ష్యాన్ని చేరుకోవడానికి ఉన్నత విద్యతోనే ఏదైనా సాధించవచ్చని, స్వతంత్రంగా తమ కాళ్లపై తాము నిలబడాలని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సంక్షేమ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లింగ వివక్షతను రూపుమాపడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మండలంలో ఒక బాలికల కస్తూర్భా గాంధీ పాఠశాలలను స్థాపించి కార్పోరేట్ స్థాయిలో విద్యనందిస్తుందన్నారు. ముఖ్యంగా మన సమాజంలో బాల్య వివాహాలను రూపుమాపాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ సందర్భంగా సంతకాల సేకరణలో భాగంగా జిల్లా పాలనాధికారి, అదనపు కలెక్టర్ , అధికారులు తదితరులు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడే, జిల్లా పౌరసంబంధాల అధికారి తిరుమల, సెక్టోరల్ అధికారి శ్రీదేవి, పాఠశాలల స్పెషల్ అధికారులు సుజాత, లతాదేవి, బాలల సంక్షేమ సమితి అద్యక్షుడు ఎండి వహీద్, సభ్యులు శ్రీలత, స్వదేశ్ పరికిపండ్ల, జిల్లా బాలల పరిరక్షణ అధికారి దేవి మురళీ, సఖ సెంట్రల్ అడ్మిన్ మమత, ఐసిడిఎస్ సీనియర్ అసిస్టెంట్ సాగర్, శ్రీరామ్‌మూర్తి, ఐసిపిఎస్ సిబ్బంది, పాఠశాలల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## ముక్కోటి దేవతల స్వరూపం గోమాత..

**లోకేశ్వరం, ప్రభాతవార్త :**

ఒక రైతు కుటుంబంలో వ్యక్తిగా తన అభివృద్ధికి దోహదపడిన గోమాత కాలం చెయ్యడంతో యజమాని ధర్మోరా గ్రామంలో ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు. లోకేశ్వరం మండలంలోని ధర్మోరా గ్రామానికి చెందిన మంద శ్రీధర్ అనే రైతుకు చెందిన ఆవు గత 24 ఏళ్లలో 14 ఈతలు ఈని, తమ కుటుంబంలో ఒకరిగా ఉండి ఇంటికి సరిపడా పాలు, వాడలోని చిన్న పిల్లలకు, మహిళలకు పూజా కార్యక్రమాలలో ఎలాంటి హాని చేయకుండా సహాయ సహకారాలు అందించి మంగళవారం శివైక్యం పొందగా యజమాని శ్రీధర్ భాజాభజంత్రీలతో తన స్వంత చేనులోకి తీసుకువెళ్లి అంత్యక్రియలు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ అనంతకోటి జీవరాశిలో ఆక్సీజన్‌ను స్వీకరించి ఆక్సీజన్‌ను మాత్రమే వదిలే ఏకైక జీవి ఆవు మాత్రమేనని ఆవు ఉన్న కుటుంబంలో రోగాలు దరిచేరవని అన్నారు. ఆవుమాత్రం ఆవుపేడలతో ఎన్నో రకాలుగా మేలు జరుగుతుందని అన్నారు. గోమాతను సేవించడం ఎన్నో జన్మల పుణ్యఫలమని అన్నారు. తమలో ఒకరిగా కుటుంబానికి చేదోడువాదోడుగా ఉన్న ఆవు మరణించడం పట్ల పుట్టెడు దు:ఖాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## దండారి గ్రామాల్లో షెడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యేకు వినతిపత్రం

**కెరమెరి,ప్రభాతవార్త**

దండారి గ్రామాల్లో షెడ్లు మంజూరు చేయాలని కెరమెరి, సిర్పూర్(యు),లింగాపూర్,జైనూర్ మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, ఆదివాసి నాయకులు మంగళవారం ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు ఆయన క్యాంపు కార్యాయలంలో కలిసి వినతిప్రతం అందజేశారు. ప్రతీ ఏడాది ఆదివాసి గిరిజనులు దండారి ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో దండారి గ్రామాల్లో షెడ్లు లేకపోవడంతో దండారి ఉత్సవాలు ఇబ్బందిగా ఏర్పడ్డాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ ఉత్సవాలకు గిరిజన గూడెం నుండి మరో గిరిజన గ్రామానికి గ్రామ ఆదివాసి గిరిజనులందరూ తరలి వస్తారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వచ్చిన వారికి ఆయా గ్రామాల గిరిజనులందరికి సాంప్రదాయ దండారి నృత్యాలు చేయుటకు వీలుగా షెడ్లు నిర్మించాలని కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి పనులు ప్రారంభించాలని నిధుల మంజూరుకు కృషిచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపిలు పెందూర్ మోతిరాం, వైస్ ఎంపిపిలు ప్రకాష్, లక్ష్మణ్, సర్పంచ్ తొడసం జగన్నాథ్‌రావు, నాయకులు కుమ్రం భీంరావు, అనిల్,సిడాం ధర్మా, అంబాజి, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న గిరిజన నాయకులు

# బాలికల హక్కులు కాపాడటం ప్రతి ఒక్కరి విధి

**- జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త :



ఎలాంటి వివక్షత లేకుండా బాలికల హక్కులను కాపాడటంతో పాటు వారికి అవగాహన కల్పించి ఎదుగుదలకు తోడ్పడాలని జిల్లా కలెక్టర్ భారతి హోళీకేరి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమశాఖ అధికారి చిన్నయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రితో కలిసి అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... 2008 వ సంవత్సరంలో జాతీయ బాలికల దినోత్సవం 2011 లో అంతర్జాతీయ బాలికల దినోత్సవం మొదటిసారి జరుపడం మొదలుకొని ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆడపిల్లను బ్రతకనిద్దాం - చదివిద్దాం - సాగనిద్దాం అనే నినాదంతో ప్రతి సంవత్సరం అంతర్జాతీయ బాలికల దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహం చేద్దాం, మన వంతు సహాయం అందించి బంగారు తెలంగాణకు బాటలు వేద్దాం అని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థినులను సన్మానించి, కార్యక్రమ సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. కలెక్టరేట్ భవన ఆవరణలో ఆడ పిల్లను రక్షిద్దాం - చదివిద్దాం పై ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో సి.ఐ నారాయణ నాయక్, షీ-టీం ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, బాలల పరిరక్షణ విభాగం అధికారి ఆనంద్, స్త్రీ, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమశాఖ సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గైర్హాజరు ఉద్యోగులకు ఫ్యామిలీ కౌన్సిలింగ్

నస్పూర్, ప్రభాతవార్త



శ్రీరాంపూర్ ఏరియాలోని గైర్హాజరు ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులతో మంగళవారం నస్పూర్ కాలనీ మనోరంజన్ సముదాయ్‌లోని సేవా భవన్‌లో ఫ్యామిలీ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి, సేవా అధ్యక్షురాలు రాధా కుమారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జియం గైర్హాజరు ఉద్యోగులు, వారి కుటుంబు సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇప్పటి నుండి ప్రతి నెల 20 మస్టర్లకు తగ్గకుండా విధులు నిర్వర్తించాలని, ప్రస్తుత ఈ పోటీ ప్రపంచంలో ప్రభుత్వ ఉద్యోగాలు దొరకడం చాలా కష్టంగా ఉందని, ఉన్న ఉద్యోగాలు పోకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. మంగళవారం నిర్వహించిన ఫ్యామిలీ కౌన్సిలింగ్ 223 మంది ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో కలిసి హారజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెబొగకాసం ఏరియా ఉపాధ్యక్షుడు సురేందర్ రెడ్డి, అధికారుల సంఘం నాయకుడు దేవేందర్ రెడ్డి, డిజియంలు (పర్సనల్) పి.గోవింద రాజు, అరవింద్ రావు, హెల్ట్ ఆఫీసర్ డాక్టర్ లోక్‌నాథ్ రెడ్డి, పర్సనల్ మేనేజర్ ఏ.రాజేశ్వర్, సీనియర్ పిఓలు ఎస్వి రాజేశ్వర్ రావు, ఎం. రాజేష్, కాంతారావు, ప్రకాష్ రావు, సేవా సెక్రెటరీ కొట్టె జ్యోతి, అన్ని గనుల సంక్షేమాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పోలీసుల సహకారం అభినందనీయం

**- పట్టణ సీఐ రవీందర్**

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

పేద విద్యార్థులకు పోలీసుల సహకారం అభినందనీయమని పట్టణ సీఐ రవీందర్ అన్నారు. మంగళవారం కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం ఎంపీయూపిఎస్ పాఠశాల విద్యార్థులకు వారికి ఉపయోగపడే వస్తువులు స్కూల్ బ్యాగ్, నోట్‌బుక్స్, వాటర్‌బాటిల్స్, ప్లేట్లు, పెన్నులు, పెన్సిల్‌లు, స్కేల్‌లు, రబ్బర్, తదితర వస్తువులను ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పోలీసులు మీ కోసం లాంటి అనేక కార్యక్రమాల్లో సమాజ సేవకు పోలీసుశాఖ అహర్నిశలు కృషిచేస్తుందని విద్యార్థులు భావి భారత నిర్మాతలని వారికి మంచి భవిష్యత్ ఉన్నప్పటికి పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా కుటుంబ పరిస్థితుల కారణంగా వారు చదువుకోలని పరిస్థితి ఉంటుందని అలాంటి వారికి సహాయం అందించడంలో పోలీసులుగా మా పాత్ర తప్పకుండా ఉంటుందని అన్నారు. ఇందులో భాగంగా ప్రత్యేక వస్తువలను కిట్లు రూపంలో చేసే 40 కిట్లను 40 మంది పేద విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఉపాధ్యాయురాలు శాంతికుమారి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన మన ఊరు మన బడి కార్యక్రమం పాఠశాలలను మంచి మౌలిక సదుపాయాలు అందించే విధంగా ఉందని ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూనే మన ఊరిలోనే మన బడి బాగు చేకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులతో పాటు ప్రతీ ఒక్కరరం కలిసి బడి బాగు కోసం కృషిచేద్దామని తెలిపారు. పేద విద్యార్థులకు తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తున్న డీఎస్పి కరుణాకరణ్, సీఐ రవీందర్‌ల కృషి ఎంతో ఉందని వారికి ఉపాధ్యాయుల తరపున విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు శంకర్, సత్యనారాయణ, నారాయణ, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బూత్, మండల కమిటిలను పూర్తిస్థాయిలో నియమించాలి

**- బీజేపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్**

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

సిర్పూర్ నియోజకవర్గంలోని బూత్ కమిటిలను, మండల కమీటిలను పూర్తిస్థాయిలో నియమించాలని బీజేపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక కీమ్స్ ఆసుపత్రి నందు సిర్పూర్ నియోజకవర్గ పదాధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అథితిగా భారజాతీయ జనతా పార్టీ కుమ్రం భీం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, నియోజకవర్గ ప్రబారి రాజమౌళి గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపి పార్టీ గెలువడం ఖాయమని అన్నారు. బూత్, మండల కమిటిలు నియమించి బీజేపి బలోపేతానికి కృషిచేయాలని దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన గోలెం వెంకటేష్, పులగం నారాయణ, జిల్లా అధ్యక్షులుగా నియమితులైన చప్పిడి సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యాక్షుడిగా ఎన్నికైన పార్వతి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మాచర్ల శ్రీనివాస్‌లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి కొంగ సత్యనారాయణ, జిల్లా కార్యదర్శులు నాగమణి, సంతోష్, హల్దార్, సిర్పూర్ అసెంబ్లీ కన్వీనర్ వీరభద్రచారి, వివిద మోర్చాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రం చిన్నారులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



లక్షెట్టిపేట పురపాలిక పరిధిలోని ఇటిక్యాల అంగన్వాడి కేంద్రంలో రమ్య పిల్లల ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కేంద్రంలోని చిన్నారులకు రమ్య పిల్లల ఆసుపత్రి వైద్య నిపుణురాలు డాక్టర్ పవిత్ర పరీక్షలు చేశారు. అనంతరం ఆ చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వాహకులు చొప్పదండి రవి, మందపల్లి వెంకటేష్, ఆసిఫ్, రాకేష్, అంగన్వాడి కారర్యకర్త కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ప్రభుత్వ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు

బెల్లంపల్లి, ప్రభాతవార్త :

బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం రోజున అంతర్జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలికల హక్కులు, ఆరోగ్యం పౌష్టికాహారం, తీసుకోవాలని, బాలికల యొక్క ఆలోచన విధానం, మంచి ఆలోచనలతో ముందుకు వెళ్ళాలని, ఎలాంటి సమస్యలు ఎదరైన మంచి నిర్ణయాలు తీసుకొని సమస్యలు పరిష్కరించుకొని మంచి భవిష్యత్తుకు పునాదులు వేసుకుని ముందుకు సాగాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ ఉమాదేవి, సూపర్ వైజరర్ మమత, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, శుభ, ప్రభావతి, కరుణ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.





## ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త



కాగజ్‌నగర్ పట్టణంలోని కీమ్స్ మల్టీస్పెషాలిటి ఆసుపత్రిలో కొత్తపల్లి వెంకట లక్ష్మి-చంద్రయ్య మెమోరియల్ సర్వీసు సొసైటి వ్యవస్థాపకులు, బీజేపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ శిబిరానికి 65 మంది హాజరు కాగా ఇందులో 32 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని వీరికి విడతల వారికి లయన్స్‌క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచిత ఆపరేషన్‌లు చేపిస్తామని డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, డాక్టర్ కొత్తపల్లి అనితలు తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరం ప్రతీ మంగళవారం నిర్వహించడం జరుగుతుందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్తమాలజిస్ట్ వసి, గోపి పాల్గొన్నారు.




## కంటి సమస్యలపై అప్రమత్తంగా ఉండాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

ప్రతీ ఒక్కరూ కంటి సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని భైంసా ఏఎస్పీ కిరణ్ ఖారే అన్నారు. మంగళవారం భైంసా ఏరియా ఆసుపత్రిలో ముధోల్ కంటి ఆసుపత్రి గురుకృప వొకేషనల్ కాలేజ్ ఆధ్వర్యంలో ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని నిర్వహించారు. కండ్లలో చిన్న చిన్న సమస్యలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. మనిషికి లోకం కనిపించాలంటే ముఖ్యమైనవి కండ్లేనని అన్నారు. కళ్లపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ డాక్టర్ కాశీనాథ్, సీనియర్ వైద్యులు దామెర రెడ్డి, విజయానంద్, ముత్యంరెడ్డి, ముధోల్ కంటి ఆసుపత్రి సిబ్బంది, గురుకృప ఒకేషనల్ కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

## కోట్ల రూపాయలతో వంతెన నిర్మించారు రోడ్డును మరిచారు

లోకేశ్వరం, ప్రభాతవార్త :




లోకేశ్వరం మండల వాసుల చిరకాల ఆకాంక్ష అయిన పంచగుడి నుంచి నందిపేట్ మీదుగా నిజామాబాద్ వెళ్లడానికి వందల కోట్ల రూపాయల నిధులతో వంతెన నిర్మాణం పూర్తి చేసి రెండు సంవత్సరాలు గడుస్తున్నాప్పటికీ రోడ్డు వేయడంలో ఎందుకు జాప్యం వహిస్తున్నారని ఆర్అండ్‌బి అధికారిపై వైస్ ఎంపిపి మామిడి నారాయణరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండలాధ్యక్షురాలు బాయమొల్ల లలితా భోజన్న అధ్యక్షతన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. ముందుగా ఆరోగ్యశాఖ ఉద్యోగి మాట్లాడుతూ.. అంటువ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉంటూ బూస్టర్ డోస్‌ను తీసుకోవాలని సూచించారు. పశువైద్యాధికారి మాట్లాడుతూ..గ్రామాల్లోని పశువులకు లంపిస్కిన్ వ్యాధి లక్షణాలు ఉన్నాయని, వ్యాధి సోకిన పశువులను దూరంగా ఉంచాలని వ్యాక్సీన్ త్వరలోనే రానుందని, వచ్చిన వెంటనే పశువులకు అందిస్తామని తెలిపారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ..మండల వ్యాప్తంగా మూడు ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రం శిథిలావస్థలో ఉన్న భవనంలో నిర్వహించడం జరుగుతుందని పిల్లలకు ప్రమాదకరంగా ఉందని తెలిపారు. సర్పంచ్ ముత్తాగౌడ్ దృష్టికి ఈవిషయాన్ని తీసుకువెళ్లారు. అనంతరం ఆర్అండ్‌బి శాఖపై వైస్ ఎంపిపి నారాయణరెడ్డి, సర్పంచ్ వెంకట్‌రావులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆయా శాఖల నుంచి హాజరుకాలేని అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని పలువురు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పిఏసిఎస్ చైర్మెన్ రత్నాకర్‌రావు, గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన అధికారుల నిర్లక్ష్యంతో సీఆర్‌టి పస్తులు

- రెండు నెలల వేతనంతో పాటు గత సంవత్సరం 10 నెలల పీఆర్‌సి ఏరియర్స్ బకాయిలు
- బడ్జెట్ ఉన్న వేతాలు ఇవ్వడంలో విఫలం

**ఆసిఫాబాద్,ప్రభాతవార్త**



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని డిప్యూటి డైరెక్టర్, ఏటిడిఓ, ప్రధానోపాధ్యాయుల నిర్లక్ష్యంతో దసరా పండగకు సీఆర్‌టిలకు వేతనాలు చెల్లించడంలో అధికార వర్గం విఫలమైనట్లు పలువురు సీఆర్‌టిలు ఆరోపిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఆర్థిక శాఖ పండగకు ముందు బడ్జెట్ విడుదల చేసినప్పటికి సకాలంలో బిల్లులు చేయకపోవడంతో గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులు పండగ పూట పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉండగా గత విద్యా సంవత్సరం నుండి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.63 ప్రకారం 10 నెలల పీఆర్‌సి ఏరియర్స్ చెల్లించాల్సి ఉంది. ప్రస్తుతం సుమారు రూ. 3.50 కోట్ల బడ్జెట్ ఉన్నప్పటికి సకాలంలో వేతనాల బిల్లులు చేయకపోవడంతో సీఆర్‌టిలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన చెందుతున్నారు. ప్రతీ నెల ఆయా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సీఆర్‌టిలు పనిచేసిన హాజరుదినాలను ఏటీడీఓ. కార్యాలయానికి పంచాల్సి ఉండగా కొంత మంది ప్రధానోపాధ్యాయుల నిర్లక్ష్యంతో ఏటిడిఓ డివిజన్‌లలో నేటికి సీఆర్‌టిల హాజరు పంపకపోవడం శోచనీయం. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి సీఆర్‌టీలకు ప్రతీ నెల మొదటి వారంలో వేతనాలు చెల్లించేలా చర్యలు చేపట్టాలని అలాగే సీఆర్‌టిలకు రావల్సిన గత పది నెలల సీఆర్‌టి ఏరియర్స్‌లను వెంటనే చెల్లించాలని వారు కోరుతున్నారు.


Commissioner Of Tribal Welfare, TS, Hyderabad

ఆర్థికశాఖ విడుదల చేసిన బడ్జెట్ కాపి

---



## కుమ్రంభీం జిల్లాకు రూ. 2కోట్ల16లక్షల విద్యావాలంటర్లీ వేతనాలు మంజూరు

- గత మూడు సంవత్సరాల నుంచి వీవీలు జీతాల కోసం ఎదురుచూపు
- ఎట్టకేలకు మంజూరు చేసిన తెలంగాణ ప్రభుత్వం

**ఆసిఫాబాద్,ప్రభాతవార్త**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా 2019-20 విద్యా సంవత్సరంలో పనిచేసిన విద్యాలవాంటీర్లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో వేతనాలు చెల్లించడంలో విఫలమైంది. గత మూడు సంవత్సరాల నుండి ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న వీవీల వేతనాలుకు ఎట్టకేలకు తెలంగాన ప్రభుత్వం మంగళవారం విడుదల చేసింది. ఇందులో భాగంగా కుమ్రం భీం జిల్లాకు రూ. 2 కోట్ల 16లక్షలు మంజూరు అయినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. దీంతో జిల్లాలోని విద్యావలంటీర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## బదిలీపై వెళ్తున్న తహశీల్దార్ మల్లికార్జున్‌కు సన్మానం

**తిర్యాని,ప్రభాతవార్త**

తిర్యాని తాహశీల్దార్ మల్లికార్జున్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా మంగళవారం తిర్యాని తాహశీల్దార్ కార్యాలయం సిబ్బంది తాహశీల్దార్ మల్లికార్జున్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిర్యాని తాహశీల్దార్‌గా మల్లికార్జున్ చేసిన సేవలు మరువలేనివన్నారు. ప్రజలకు, రైతులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తూ వారికి వీలైనంత త్వరితగతిన సేవలను అందించాలని తమను ప్రేరేపించేవారని అలాగే తమ సిబ్బందికి ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకునే వారని సిబ్బంది పేర్కొన్నారు. అనంతరం తిర్యాని తాహశీల్దార్‌గా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన అనంతరాజును సిబ్బంది ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రాంసింగ్, ఆర్‌ఐలు మోహన్, సర్వాని, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## కృత్యాధార బోధనను అలవర్చుకోవాలి

**ఆసిఫాబాద్,ప్రభాతవార్త**

ప్రస్తుతకాలంలో విద్యార్థులు కృత్యాధార బోధనను అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృత్యాధార బోధనతో విద్యార్థులకు సైన్స్‌పై అవగామన కల్గుతుందని తెలిపారు. ప్రతీ పాఠశాలలో, ప్రయోగశాలలో ఉన్న పరికాలను ఉపయోగించుకుని ఈ కృత్యాధార బోధనను చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో డీఈఓ అశోక్, జిల్లా సైన్ అధికారి మధూకర్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



---

## ఆర్టీసీ ప్రయాణం సురక్షితం

**జైనూర్,ప్రభాతవార్త**

ఆర్టీసి ప్రయాణం సురక్షితమని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆసిఫాబాద్ డిపో ఆధ్వర్యంలో ఆర్టీసి ప్రయాణంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రైవేటు వాహనాల్లో ప్రయాణించడం కన్న ఆర్టీసీలో ప్రయాణం చేస్తే సురక్షిత ప్రయాణం ఉంటుందని, ఆర్టీసి ఆసిఫాబాద్ డిపో ఆధ్వర్యంలో ప్రజలకు అవసరమయ్యే సమయాల్లో బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీసీ రసూల్, కళాజాత బృందం సభ్యులు సాంబన్న, తదితరులు ఉన్నారు.



## కఠిన చర్యలు తీసుకుంటాం

**- ఎస్ఐ రాహుల్ గైక్వాడ్**

**లక్ష్మణచందా,ప్రభాతవార్త**



సున్నితమైన విషయాలలో ఎవరైనా సమాజంను డిస్టబ్ చేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాహుల్ గైక్వాడ్ మంగళవారం హెచ్చరించారు. మునిపెల్లి, మల్లాపూర్, చామన్‌పెల్లి గ్రామాలలో పర్యటించిన అనంతరం ఆయన ఈ ప్రకటనను మీడియాకు విడుదల చేశారు. విగ్రహాలను గాని, ప్రభుత్వ ఆస్తులను గాని ధ్వంసం చేయాలని చూసినా, సమాజ మనోభావాలను దెబ్బతీయాలని చూసినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి చర్యలకు పాల్గడితే వారు ఎంతటివారైనా సరే ఉపేక్షించేది లేదన్నారు. అలాగే ప్రతీ గ్రామ విడిసి ఆయా గ్రామాలలోని విగ్రహాల వద్ద ఆలయాలు ఉన్న చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. తద్వార నిరంతరం నిఘా ఉంటుందని సమాజ విచ్ఛన్నకర శక్తులు నిరోధించబడతాయని ఆయన తెలిపారు.



## కళాజాత బృందంతో అవగాహన

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త**

ఆర్టీసి బస్సుల యొక్క ఉపయోగాలపై కళాజాత బృందంచే అవగాహన కార్యక్రమాన్ని ఆ సంస్థ అధికారులు నిర్వహించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక బస్టాండ్‌లో డీఎం శ్రీధర్ ఈ కళాజాత కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆర్టీసి అందిస్తున్న సేవలను ప్రజల వద్దకు ఏ విధంగా వెళ్లాలి అనే అంశాలను వివరించారు. అదే విధంగా ఆర్టీసి సంస్థకు, ప్రజలకు ఉన్న సత్సంబంధాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ విశ్వనాథ్, ఆర్టీసి సిబ్బంది పాల్గొన్నారు.

## దళితబంధు పథకం అమలులో ఎమ్మెల్యేల పాత్ర తొలగించాలి

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం అమలులో ఎమ్మెల్యేల పాత్రను తొలగించాలని టీఎస్ ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రవి డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాంమోహన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ దళితుల స్వాలంబన దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం ద్వారా దళితులు అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. ఈ పథకం ద్వారా నేరుగా దళిత కుటుంబానికి రూ. 10లక్షలు ఇచ్చి ఆర్థికంగా నిలబడేందుకు మంచి పథకాన్ని ప్రవేశపెట్టిందని కొనియాడారు. కానీ ఈ పథకంలో ఎమ్మెల్యేల ప్రమేయం వల్ల అర్హులైన దళితులకు ఈ పథకం అమలు కావడం లేదని పైరవీలతో మధ్యవర్తుల మూలంగా ఈ పథకం పూర్తిగా అస్తవ్యస్తంగా మారుతుందని ఆరోపించారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పథకం అమలులో ఎమ్మెల్యే పాత్రను తొలగించి అర్హులైన ప్రతీ దళిత కుటుంబానికి దళిత బంధు పథకం అమలు చేయాలని కోరుతూ తహసీల్దార్ కు వినతిపత్రం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ ఎమ్మార్పిఎస్ నాయకులు జయరాజ్, రంజిత్, రాజు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# కోలేటి దామోదర్ గృహంలో మంత్రులకు, డిజిపి తేనేటి విందు





**గోదావరిఖని, ప్రభాతవార్త:** రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేతకాని, రాష్ట్ర డిజిపి ఎం.మహేందర్ రెడ్డి మంగళవారం మధ్యాహ్నం రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా తేనేటి విందు ఇచ్చారు. ఈ సందర్భంగా రాజేష్ థియేటర్ సమీపంలోని దామోదర్ ఇంటికి మంత్రులు, ఎంపీ, డిజిపి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఇచ్చిన తేనెటి విందుకు మంత్రులు, డిజిపి హాజరయ్యారు. రాష్ట్ర మంత్రులు పోలీస్ హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో నిర్మించిన నూతన పోలీస్ స్టేషన్ భవనాలు, పోలీసు అధికారుల అతిథిగా గృహాన్ని ప్రారంభించేందుకు వచ్చిన సందర్భంగా ఆయన వారిని ఇంటికి ఆహ్వానించగా మంత్రులు వచ్చి హాజరై తేనేటి విందు స్వీకరించారు. ఈకార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కరీంనగర్ సిపి సత్యనారాయణ, రామగుండం సిపి చంద్రశేఖర్ రెడ్డితోపాటు పలువురు అధికారులు హాజరయ్యారు.

# వృద్ధదంపతులకు అండగా జిల్లా పోలీస్ బాస్

**- 15 గ్రాముల విలువైన బంగారు గొలుసు అందజేసిన జిల్లా ఎస్పీ**

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలం మండేపల్లి గ్రామానికి చెందిన సత్తు వజ్రవ్వ-చంద్రయ్య అనే వృద్ధ దంపతులు కొన్ని రోజుల క్రితం తమ బంగారు గొలుసు పోగొట్టుకున్నారు. ఎంత వెతికినా దొరకకపోవడంతో బాధపడుతున్న విషయాన్ని స్థానికులు జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే దృష్టికి తీసుకుపోవడంతో చలించిపోయిన జిల్లా ఎస్పీ వెంటనే స్పందించి వారికి ధైర్యం చెప్పి స్వంత ఖర్చుతో బంగారు చైన్ చేయించి ఇస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో సత్తు వజ్రవ్వ-చంద్రయ్యలకు తులం విలువ గల బంగారు చైన్‌ను ఎస్పీ అందించారు. ఈ సందర్భంగా వృద్ధ దంపతులు ఎస్పీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల రూరల్ సీఐ ఉపేందర్, ఎస్ఐ లక్ష్మారెడ్డి, ఎంపిటిసి స్వప్న లింగం పాల్గొన్నారు.



# రైతు నాయకులను పరామర్శించిన ఎంపీ అర్వింద్

**- జగిత్యాలలో నిజామాబాద్ ఎంపీ సుడిగాలి పర్యటన**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాలలో జిల్లాలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు. కోరుట్ల, మెట్టుపల్లి, జగిత్యాల ప్రాంతాల్లో పలువురు నాయకులను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. డెంగ్యూతో బాధపడుతున్న పన్నాల తిరుపతి రెడ్డిని జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ లోని ఆయన స్వగృహానికి వెళ్లిన ఎంపీ దర్మపురి అర్వింద్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్‌రెడ్డి అనారోగ్యంతో భాదపడుతూ జగిత్యాలలోని ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అర్వింద్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆఖాంక్షిస్తు డాక్టర్‌ను ఆరోగ్య పరిస్థితిపై వాకబ్ చేశారు. కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణరావు, జగిత్యాల నియోజకవర్గం బిజెపి నాయకులు డా. ఎడమల శైలేంధర్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్, చిలకమర్రి మదన్ మోహన్, నాయకులు ఎండబెట్ల వరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన 51వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని మైన్స్ రెస్క్యూ స్టేషన్‌లో 51వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలు అట్టహాసంగా మంగళవారం ప్రారంభం అయ్యాయి. రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ పోటీల ప్రారంభోత్సవానికి డైరెక్టర్ ఇఅండ్ఎం డి.సత్యనారాయణ రావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ హైదరాబాద్ రీజియన్ 2 సుప్రియో చక్రబర్తి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఇఅండ్ఎం డి.సత్యనారాయణ రావు రెస్క్యూ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ హైదరాబాద్ రీజియన్ 2 సుప్రియో చక్రబర్తి రెస్క్యూ టీం సభ్యుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించి పోటీలు డిక్లేర్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఓటూ డివైడిజిఎంఎస్ సౌత్ సెంట్రల్ జోన్ హైదరాబాద్ ఎస్ఎస్ సోని, టిబిజికెఎస్ అధ్యక్షులు వెంకట్రావ్, యూనియన్ నాయకులు దీటి చంద్రమౌళి, రియాజ్ అహ్మద్, బి.జనక్ ప్రసాద్, టి.రాజారెడ్డి, యాదగిరి సత్తయ్యతోపాటు జిఎం సేఫ్టీ కార్పొరేట్ గురవయ్య, ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్, రెస్క్యూ జిఎం ఎస్.వెంకటేశ్వర్లు, సేఫ్టీ, ఏరియా జిఎంలు చింతల శ్రీనివాస్, జాన్ ఆనంద్, ఎన్‌వి.రావు, ఏరియా ఎస్ఓటూజిఎం ఎస్.సాంబయ్య, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవ రావు, మెడికల్ ఆఫీసర్స్, ఇతర అధికారులు, రెస్క్యూ సిబ్బంది, యూనియన్ నాయకులున్నారు.





## రాష్ట్ర మంత్రులకు స్వాగతం పలికిన తెరాస సీనియర్ నేత పాతపల్లి ఎలయ్య యాదవ్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని పట్టణానికి మంగళవారం వచ్చిన రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత తెరాసా సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ య్ యాదవ్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రులకు ఆయన పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన వెంట పలువురు తెరాసా నాయకులు పాల్గొన్నారు.



## హోం మంత్రి మహమూద్ అలీని కలిసిన కెవిన్ ఫ్రెండ్లీ ఫౌండేషన్ అధ్యక్షుడు మొహహమ్మద్ ఫయాజ్



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీని యైటింక్లయిన్‌కాలనీకి చెందిన కెవిన్ ఫ్రెండ్లీ ఫౌండేషన్ అధ్యక్షుడు మొహహమ్మద్ ఫయాజ్ కలిశారు. మంగళవారం గోదావరిఖని పట్టణంలో నూతన పోలీసు భవనాల ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంగా రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీని కెవిన్ ఫ్రెండ్లీ ఫౌండేషన్ అధ్యక్షుడు మొహహమ్మద్ ఫయాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సన్మానించారు.

## ఓసిపి I, ఏరియా వర్క్‌షాప్‌ను సందర్శించిన డైరెక్టర్ ఇఅండ్ఎం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 3 ఏరియాలోని ఓసిపి 1ను సంస్థ డైరెక్టర్ ఇఅండ్ఎం డి.సత్యనారాయణ రావు మంగళవారం సందర్శించారు. ప్రాజెక్ట్ ఉత్పత్తి, ఉత్పాదకతను తెలుసుకొని అనంతరం వ్యూపాయింట్ నుంచి ప్రాజెక్ట్‌ను పరిశీలించారు. ఆయన వెంట జిఎం సోలార్ ఎస్.జానకిరాం, ఆర్జీ 3 ఎపిఎ జిఎం ఎన్‌వికె శ్రీనివాస్, ఆర్జీ 3 ఏరియా ఇంజనీర్ ఎలీషా, ఓసిపి 1 ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధాక్రిష్ణ, ఓసిపి 1 ప్రాజెక్ట్ ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్ తదితరులున్నారు. అదేవిధంగా ఆర్జీ 2 ఏరియాలోని వర్క్‌షాప్‌ను కూడా సందర్శించారు. ఏరియా వర్క్‌షాప్‌లో అడ్రియాలా లాంగ్ వాల్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పంపుల మరమత్తులను, పంపులు చెడిపోవడానికి గల కారణాలు, పంప్ యొక్క విఫల్యానికి కారణమైన సీల్స్‌ను నిశితంగా పరిశీలించారు. భవిష్యత్‌లో పంపులు వైఫల్యానికి తావు లేకుండా సున్నా మెయింటెనెన్స్ ఉండే విధంగా చూడాలని అన్నారు. వారి వెంట ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎఎల్‌ఫి కె.నాగేశ్వర్ రావు, ఏరియా ఇంజనీర్ రాధాక్రిష్ణ రావు, ఏరియా ఇంజనీర్ ఆర్జీ 3 పి.ఎలిషా, డిజిఎం ఏరియా వర్క్‌షాప్ ఆర్జీ 2 ఎర్రన్న తదితరులున్నారు.

